


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 | హైదరాబాద్ | సంపాదకులు బి. అనిల్ కుమార్ | మంగళవారం 17, జూన్ 2025 | హైదరాబాద్ పేజీ: 16 వెల రూ. 6/-

# రైతుల మద్దతే రాజకీయ విజయానికి ఆధారం

- రైతులకు భరోసా ఇచ్చిన ప్రజా ప్రభుత్వం
- గత పాలనలో అప్పుల భారం
- గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంపై రూ.8లక్షల 20 వేల కోట్ల అప్పు
- 9 రోజుల్లో 9 వేల కోట్లు - రైతు భరోసా విజయవంతం



**అక్షర విజేత, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "రైతు నేస్తం" కార్యక్రమంలో రైతుల ప్రాధాన్యతను హైలైట్ చేస్తూ ఎంతో హృదయపూర్వకంగా మాట్లాడారు. రైతుల ఆశీర్వాదం లేకుండా ఎవ్వరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరని సీఎం అన్నారు. ఎమ్మెల్యేగా గెలవాలన్నా, పార్లమెంటుకు వెళ్లాలన్నా, ముఖ్యమంత్రి అవ్వాలన్నా రైతుల మద్దతే కీలకం అని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. గతంలో పదవులు అనుభవించిన వారు పదేళ్లు అధికారంలో ఉండి రైతులకు ఏమీ చేయకుండా, ఇప్పుడు వీధివీధి నాటకాలు వేస్తున్నారని విమర్శించారు.

గత ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు

గత ప్రభుత్వ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను దిగజార్చి వదిలేసినారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల పాలనలో వారు సృష్టించిన విధ్వంసం వందేళ్లకైనా కోలుకోవడం కష్టం అని అన్నారు. అద్దాల మేడలు కట్టి, రంగుల గోడలు చూపించి ప్రజలను



## వైద్య కళాశాలల అభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్ష !

34 ప్రభుత్వ వైద్య కళాశాలలకు పూర్తి స్థాయి వసతులు కల్పించడంపై ఆదేశాలు

# రైతు పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా !

- తొమ్మిది రోజుల టైమ్.. రైతు భరోసా డబ్బులేస్తాం
- రైతుల కోసం ప్రతి సంవత్సరం 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం
- టీఆర్ఎస్ నేతలు పదేళ్లు పంట
- నష్టం పరిహారం గురించి పట్టించుకోలేదు
- రైతు నేస్తం సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




## స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో ఉంటాయని తాను అన్నాను





# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.
- రాబోయే మూడున్నర సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తాం.
- నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన.

**అక్షర విజేత, ఖమ్మం:**

పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. గువ్వలగూడెం గ్రామం ఎస్సీ ప్రాంతంలో 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, గ్రామంలోని రావెళ్ల భూలక్ష్మి నరేష్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మంత్రి జిల్లా కలెక్టర్ తో కలిసి భూమి పూజ నిర్వహించి దంపతులకు కొత్తబట్టలు అందించారు.

# వేధింపులకు భయపడం.. కలిసికట్టుగా ఎదుర్కొంటాం

నిజామాబాద్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**అక్షర విజేత, జగిత్యాల**

వేధింపులకు తాము భయపడేది లేదని నిజామాబాద్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని నవదుర్గ ఆలయం రెండో వార్షికోత్సవం సందర్భంగా స్థానిక మహిళలతో కలిసి కుంకుమ పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవితకు ఆలయ అర్చకులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా తమ నేతలపై ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతుందని, ఇలాంటి వేధింపులకు తాము భయపడబోమని, ధైర్యంగా అందరం కలిసికట్టుగా ఎదుర్కొంటామన్నారు.





## వేగంగా కోలుకున్న భారత ఈక్విటీ మార్కెట్లు

**అక్షర విజేత, హైదరాబాద్:**

ఆథర్ సోర్భ్ గుప్తా

గత నెల భారతదేశ ఆర్థిక దృశ్యం స్థితిస్థాపకత, సామర్థ్యానికి నిదర్శనమని, ప్రపంచ ప్రతికూలతలు, సరిహద్దు ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, మే నెలలో భారత ఈక్విటీ మార్కెట్లు వేగంగా కోలుకున్నాయని బజాజ్ ఫిన్‌సర్వ్ ఈక్విటీ హెడ్ ఆథర్ సోర్భ్ గుప్తా తెలిపారు. ఆయన మాట్లాడుతూ మార్కెట్ క్యాప్ పిరమిడ్ దిగువన నిజమైన ఊపు పెరుగుతోంది, ఇక్కడ దీర్ఘకాలిక పోర్ట్‌ఫోలియోను నిర్మించాలని చూస్తున్న పెట్టుబడిదారులకు



## ఏసీబీ విచారణ అనంతరం కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు !

**అక్షర విజేత, హైదరాబాద్:**

ఫార్ములా ఈ రేస్ కేసులో రెండోసారి ఆంటీ-కరప్షన్ బ్యూరో (ఏసీబీ) ఎదుట హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచారణ అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్ రావు,



## సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్‌గా బాధ్యతలు సి.హెచ్.ప్రియాంక

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం



గ్రామంలో ఇంటి ముందు అడ్డంగా ఉన్న విద్యుత్ పోల్ తరలించాలని మంత్రి విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.

అనంతరం కోరట్లగూడెం గ్రామంలో షుగర్ ఫ్యాక్టరీ రోడ్ నుండి పాత కోరట్లగూడెం వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి, మోటాపురం గ్రామంలో మోటాపురం నుండి జీళ్లచెరువు ఆర్ అండ్ బి రోడ్డు వరకు 4 కోట్ల 40 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. కోరట్లగూడెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూగువ్వలగూడెం గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు 75 లక్షల రూపాయలు, లింక్ రోడ్డు నిర్మాణ పనులకు 13.5 కోట్ల రూపాయలు, మొత్తం దాదాపు 14 కోట్ల 25 లక్షలు రూపాయలను వివిధ రూపాల్లో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం పేదవాడి కన్నీరు తుడిచే విధంగా, పేదవాడికి అండగా, పేదవాడికి సహాయం చేసే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకొని రావడం జరిగిందని అన్నారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్, పేదోడికి జబ్బు చేస్తే 10 లక్షల రూపాయల వరకు మెరుగైన వైద్యం అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం, ఆడబిడ్డలు ఎంత దూరం ప్రయాణం చేసినా ఉచితంగా బస్సులో ఒక్క రూపాయి చార్జీ లేకుండా ఉచిత బస్సు సౌకర్యం, ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాలలో 17 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తే మన ఇందిరమ్మ ప్రభుత్వం 10 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందని అన్నారు. మన ప్రభుత్వం రైతులకు సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అదనంగా అందిస్తున్నదని, ఉగాది నుండి పేదలకు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నదని, గత పది సంవత్సరాల్లో కొత్త రేషన్ కార్డు గాని కొత్త పేర్లు రేషన్ కార్డులో చేర్చడం కానీ జరగలేదని, మన ఇందిరమ్మ ప్రభుత్వంలో మంజూరు చేసుకున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఇల్లు అంటేనే ఇందిరమ్మ ప్రభుత్వం అని, అటువంటిది మొదట విడత రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్ళు 22 వేల 500 కోట్ల రూపాయలతో అద్భుతంగా ప్రతి నియోజక వర్గానికి 3 వేల 500 ఇల్లు ఇచ్చామని, గువ్వలగూడెంలో ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేసుకుంటున్నామని అన్నారు. గ్రామాలలో ఇల్లు ఇవ్వాల్సిన అర్హులైన వాళ్ళు మిగిలి ఉన్నారని, వారికి ఇల్లు రాలేదని బాధపడాల్సిన అవసరం లేదని, రాబోయే మూడున్నర సంవత్సరాలలో నాలుగున్నర లక్షలతో కలిపి 20 లక్షల ఇందిరమ్మ ఇల్లు కట్టాలన్నదే మన ప్రభుత్వం యొక్క ఆలోచనని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారుఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాను అభివృద్ధి లో మరింత ముందుకు తీసుకుని వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి., విద్యుత్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ విచారణ అనంతరం కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు !



వేలాది మంది కార్యకర్తలు కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, తాను ఎలాంటి తప్పు చేయలేదని, రేవంత్ లాగ తెలంగాణ తలదించుకునే పనులు తానేం చేయలేదని స్పష్టం చేశారు. ఇప్పటికే తనపై 14 అక్రమ కేసులు పెట్టారని, అవసరమైతే మరో 1400 కేసులు పెట్టినా భయపడేది లేదని ధీటుగా పేర్కొన్నారు. "ఉడుత ఊపులకు భయపడే ప్రసక్తే లేదు," అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలన వైఫల్యాలను ప్రజల దృష్టికి రాకుండా చేసేందుకు నన్ను లక్ష్యంగా చేసుకుంటోంది అన్నారు. ఫార్ములా ఈ రేస్ కోసం జరిగిన లావాదేవీలన్నీ పారదర్శకంగా జరిగాయని, ఇప్పటికీ నిధులన్నీ నిర్వాహకుల ఖాతాల్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. నన్ను అరెస్ట్ చేస్తే చేయండి. నేను జైలుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను. కానీ హైదరాబాద్ గ్లోబల్ ఇమేజ్ కోసం తీసుకున్న ఈ చర్యలపై నాకు గర్వం ఉంది అంటూ ధైర్యంగా స్పందించారు. ఇదిలా ఉండగా, ఈ కేసు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ ఈ కేసును రాజకీయ వేధింపులుగా అభివర్ణిస్తుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై దృష్టి కేంద్రీకరిస్తోంది.

# సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్.ప్రియాంక

**అక్షర విజేత, హైదరాబాద్:**

సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్‌గా సి.హెచ్.ప్రియాంక ఇవాళ బాధ్య తలు స్వీకరించారు. ఆ శాఖ స్పెషల్ కమిషనర్ గా ఉన్న డా.హరీష్ ను తెలంగాణ జెన్కో ఎండీగా బదిలీ చేసి మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీ గా ఉన్న సి.హెచ్. ప్రియాంకను సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇవాళ ఉదయం సచివాలయంలో డా.హరీష్ నుండి ప్రభుత్వ సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ సెక్రటరీగా, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ తో పాటు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ గా భాధ్యతలను స్వీకరించారు. స్పెషల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రియాంకకు సమాచార శాఖ, ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్, మీడియా అకాడమీ అధికారులు అభినందనలు తెలిపారు. అదేవిధంగా జెన్కో ఎండీ గా వెళ్లిన డా.హరీష్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. స్పెషల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమాచార శాఖ కార్యక్రమాలు, పనితీరుపై అధికారులతో సమీక్షించారు.

# రైతు పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా !

**అక్షర విజేత, హైదరాబాద్:**

రానున్న తొమ్మిది రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలోని అన్నదాతల అందరి ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈరోజు (సోమవారం) రాజేంద్రనగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన 'రైతు నేస్తం' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.

రైతు నేస్తం సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక బటన్ నొక్కగానే రైతు ఖాతాల్లోకి టింగ్ టింగ్ మంటూ రైతు భరోసా నిధులు జమ అవుతాయని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్ర చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. రాష్ట్రంలోని సాగు యోగ్యమైన, రైతన్నలు సాగు చేసుకుంటున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా మంజూరు చేస్తున్నట్టు తెలిపారు.

ఎన్ని ఎకరాలు సాగు చేస్తే ఆ మొత్తం ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ అవుతాయి, ఎలాంటి లిమిట్ లేదు అన్నారు. రాష్ట్రంలో సాగులో ఉన్న 1.49 కోట్ల పైబడి ఎకరాలకు ఎకరాకు 12 వేల చొప్పున రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయి అన్నారు. భూమిలేని నిరుపేదలు వారు వ్యవసాయ కూలీలుగా ఉంటూ రైతుల పక్షాన నిలబడుతున్న పేదలకు కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12,000 చొప్పున ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రూపాయి, రూపాయి పోగుచేసి రైతులు, రాష్ట్ర ప్రజల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. రైతుల కోసం ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 70 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో మొత్తం 3.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇలా ఒకటి తర్వాత ఒకటి సంక్షేమ పథకాలు అమలు చేసుకుంటూ పోతే ఇక మాకు పుట్టగతులు ఉండవని పదేళ్లు పాలించిన వారు ప్రజా ప్రభుత్వం పై బురదజల్లే కార్యక్రమాన్ని చేపట్టిన విషయం రాష్ట్ర ప్రజలు గుర్తించాలి అన్నారు. అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల కోసం ఈ ప్రభుత్వం నిటారుగా నిలబడింది అన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు అరచేతిలో పెట్టుకొని ఆశీర్వదించి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు కావాల్సిన సహాయ, సహకారాలు అందిస్తుంటే టిఆర్ఎస్ నేతలు కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారు.. వారు దయ్యాలు అని ఆ పార్టీ నేతలే చెప్పారు, ఆ దయ్యాలు నేడు వికట్టహాసం చేస్తున్నాయి, దయ్యాలు ఊర్లో ఉంటే అరిష్టం ఆ దయ్యాలను ఊరి పొలిమేరలోకి రానివ్వకుండా తరిమికొట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రైతులు సుభిక్షంగా ఉండాలి పంటలు పచ్చగా పండాలి రైతన్నలు ఆనందంగా ఉండేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది అని తెలిపారు.

రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అన్నారు. రైతులు అంటేనే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటేనే రైతులు అని డిప్యూటీ సీఎం తెలిపారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలకు విడదీయరాని అనుబంధం ఉంది అని అన్నారు. ఉచిత కరెంటు, రుణమాఫీ, పంటలకు మద్దతు ధర, మద్దతు ధరకు తో పాటు సన్నధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్ చెల్లిస్తున్నామని తెలిపారు. ఎవరు ఊహించని విధంగా గత ప్రభుత్వాలు తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు ఏ ఒక్కటి ఆపకుండా రైతు సోదరుల కోసం అనేక కొత్త పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు.

అధికారంలోకి వచ్చిన మూడు నాలుగు నెలల వ్యవధిలోనే రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసాం అన్నారు. ఇంతటి గొప్ప సాహసం భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగలేదు అన్నారు. గత పాలకులు వెళ్లేముందు రైతు భరోసా వదిలేసి వెళ్లిపోతే క్యాబినెట్లో తీర్మానం చేసి రైతు భరోసా కింద 13,088 కోట్లు జమ చేసాం అన్నారు. సన్నధాన్యం సాగుచేసిన రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్ కింద 1,199 కోట్లు విడుదల చేసాం అని తెలిపారు. టిఆర్ఎస్ నేతలు రైతుల భీమా గురించి మర్చిపోయారు, ఆ రాడు రాష్ట్రంలో ప్రతిపక్ష నేతగా పంట నష్టం జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి పంట నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసిన పట్టించుకోలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడైనా పంట నష్టం జరిగితే లెక్క గట్టి రైతుల ఖాతాల్లో జమ చేశారు, కానీ 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు ఆలోచన చేయలేదని డిప్యూటీ సీఎం విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పంట నష్టం కింద 260 కోట్లు విడుదల చేశాం, రైతుల ఇన్సూరెన్స్ కోసం 2,181 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. రైతులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు రాష్ట్రంలోని 29 లక్షల పంపుసెట్లకు ఉచితంగా 24 గంటల కరెంటు సరఫరాకు 16,691 కోట్లు రైతుల పక్షాన ఆర్థిక శాఖ నుంచి విద్యుత్ శాఖ అధికారులకు చెల్లింపులు చేస్తుందని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు 11 వేల కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో ఉంటాయని తాను అన్నాను మంత్రి సీతక్క

**అక్షర విజేత, హైదరాబాద్:**

స్థానిక ఎన్నికలపై నాలుగైదు రోజుల్లో స్పష్టత వస్తుందని మాత్రమే తాను చెప్పాను.. ఎన్నికల నోటిఫికేషన్ గురించి ఎక్కడ మాట్లాడలేదని మంత్రి సీతక్క క్లారిటీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం లేకుండానే మంత్రులు ప్రకటన చేస్తున్నారంటూ టీపీసీసీ చీఫ్ ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో మంత్రి సీతక్క స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తన మాటలను వక్రీకరించారని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలకు వారంలో నోటిఫికేషన్ వస్తుందని నేను ఎక్కడా చెప్పలేదని స్థానిక ఎన్నికలు ఎప్పుడుంటాయో వారంలో స్పష్టత వస్తుందని మాత్రమే చెప్పానన్నారు. సోమవారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన సీతక్క. నాకు జ్ఞానం ఉందని కేబినెట్ లో నిర్ణయం జరగకుండా నేనెలా చెబుతానని అన్నారు. ఎట్లాగు అడవి బిడ్డలం కాబట్టి మా విషయంలో మీడియాలో ఏది పడితే అది రాయడం తనను ఆవేదనకు గురి చేస్తోందని అన్నారు. తన వ్యాఖ్యలు తప్పుగా వెళ్తున్నాయని గ్రహించే అదే రోజు నేను వివరణ కూడా ఇచ్చాననని చెప్పారు.

**కేటీఆర్ పై మంత్రి సీతక్క ఆసక్తికర వాఖ్యలు**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు జైలుకు వెళ్లాలని కుతూహలంగా ఉన్నట్లు కనిపిస్తోందని రాష్ట్ర మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ విచారణకు హాజరయ్యే ముందు కేటీఆర్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె ఈ విధంగా స్పందించారు. వీలైనంత త్వరగా జైలుకు వెళ్లేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేటీఆర్ రెచ్చగొడుతున్నారని సీతక్క అన్నారు. "కల్వకుంట్ల కవిత జైలుకు వెళ్లివచ్చి బీసీ ఎజెండాను అందుకున్నారు. తాను వెనుకబడ్డాననే భావనతో కేటీఆర్ కూడా జైలుకు వెళ్లి ఏదైనా పథకం రచించాలని అనుకుంటున్నారేమో" అంటూ వ్యంగ్యంగా అన్నారు. కేటీఆర్ మాటల్లో పొగరు కనిపిస్తోందని ఆమె మండిపడ్డారు. ఏదో ఆశించే కేటీఆర్ జైలుకు వెళ్లాలని అనుకుంటున్నారని, తోడేళ్లలా దోచుకుని ఇప్పుడు వినయం నటిస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. "కేటీఆర్ పొగరుతో మాట్లాడుతుంటే, మా ముఖ్యమంత్రి పౌరుషంతో మాట్లాడుతున్నారు" అని సీతక్క వ్యాఖ్యానించారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని ఆమె స్పష్టం చేశారు.

# రైతుల మద్దతే రాజకీయ విజయానికి ఆధారం

మభ్యపెట్టారని, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు రుణ మాఫీ చేయలేని దౌర్భాగ్య స్థితికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారని విమర్శించారు.

**రైతులకు భరోసా ఇచ్చిన ప్రజా ప్రభుత్వం**

గత ప్రభుత్వం "వరి వేస్తే ఉరే" అని బెదిరించిందిబీ కానీ "వరి వేసుకోండి, చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం" అని హామీ ఇచ్చిన ప్రజల ప్రభుత్వం మనది అని అన్నారు. పేదలకు సన్న బియ్యం అందించేందుకు, రైతులను సన్న బియ్యం పండించమని ప్రోత్సహించాము. రూ.500 బోనస్ ప్రకటించి, రాష్ట్రంలో 60 శాతం సన్న బియ్యం పండించగలిగాము. ఇది పేదలకు బియ్యం లభ్యతకు దోహదపడిందన్నారు. ఈ విధంగా తెలంగాణ వరి ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని.. రైతుల కళ్లలో ఆనందాన్ని చూడటం ముఖ్యమంత్రిగా తనకు అత్యంత సంతృప్తికరమైన విషయమని ఆయన అన్నారు.

**గత పాలనలో అప్పుల భారం**

గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంపై రూ.8లక్షల 20 వేల కోట్ల అప్పు మోపారని, దీనివల్ల నడుం వంగిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. వాళ్ళు ఇప్పుడు మనల్ని విమర్శించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఒక్కొక్కటిగా అన్ని సవాళ్లను అధిగమిస్తూ, రాష్ట్రాన్ని మళ్లీ నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు.

**9 రోజుల్లో 9 వేల కోట్లు – రైతు భరోసా విజయవంతం**

ఇన్ని కష్టాలు ఉన్నా, కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతులకు అందించే విధంగా "రైతు భరోసా" కార్యక్రమాన్ని ప్రారంభించాం. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని విశ్వాసం. గత 18 నెలల్లోనే రైతుల కోసం రూ. లక్ష కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం ఇదేనని గర్వంగా చెప్పారు.

**గ్రామ సభలు – ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ**

గ్రామాల్లో గ్రామ సభలు పెట్టి చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి ఆత్మ గౌరవంతో బతికే స్థితికి తీసుకొచ్చాం. ప్రతిపక్షాలు మాత్రం చావులను రాజకీయానికి వాడుకుంటూ అధికారంలోకి రావాలనే దురాలోచనతో ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. "కొంత కాలమైనా సమయం ఇవ్వరా? సరిదిద్దుకునే అవకాశం ఇవ్వరా?" అని ప్రజలకు, విపక్షాలకు ఆయన విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి చొచ్చుకెళ్లి ఫోన్ ట్యాపింగ్ వరకు చేసిన దుర్వినియోగాన్ని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛను కల్పించామని అన్నారు.

**ఉద్యోగ నియామకాలలో వేగం- రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు**

ఏడాదిలో 60,000 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేసిన ఏకైక రాష్ట్రం మనదేనని చెప్పారు. "మీ భవిష్యత్ బాగుంటేనే మాకు ఆనందం. ఆ దిశగా మిమ్మల్ని తీర్చిదిద్దడమే మా కర్తవ్యం" అని అన్నారు. రైతులకు సోలార్ పంపుసెట్లు, వాణిజ్య పంటలు, ఇతర పంటలపై అవగాహన కల్పించేలా కలెక్టర్లకు సీఎం ఈ వేదిక నుంచే ఆదేశాలు జారీ చేశారు. రైతులు పంట మార్పిడి చేయాలని సూచించారు. భూమి రైతుకు ఆత్మగౌరవం, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఎవరు ధర్నాలు చేసినా, బట్టలు చించుకున్నా వచ్చే పదేళ్లు మన ప్రభుత్వమే ఉంటుందని ధైర్యంగా చెప్పారు. చివరగా రాష్ట్రాన్ని బొందల గడ్డగా మార్చిన వారు ఇప్పుడు సిగ్గు లేకుండా మనల్ని విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వేధింపులకు భయపడం.. కలిసికట్టుగా ఎదుర్కొంటాం

వానాకాలం పంట సీజన్ మొదలైందని, రైతులు రైతు భరోసా సాయం కోసం ఎదురు చూస్తున్నార్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకసారి మాత్రమే రైతు భరోసా ఇచ్చిందని, అది కూడా 60శాతం మంది రైతులకే ఇచ్చిందని, మిగిలిన 40శాతం మందికి ఎప్పుడు రైతు భరోసా ఇస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. నిరుడు యాసంగిలో ఇచ్చినట్టు మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకే భరోసా ఇస్తారా.. లేదా రైతులందరికీ వర్తింపజేస్తారా.. అనే దానిపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు, ప్రజలకు ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. రైతు భరోసా సహా అన్ని హామీలను నెరవేర్చకుండా ఇచ్చిన మాట తప్పిందన్నారు. కనీసం వృద్ధులకు ఇచ్చే పింఛన్లు కూడా పెంచిన పాపాన పోలేదని, మహిళలకు రూ.2,500 ఇవ్వలేదని.. ఇలా అన్ని హామీలను కాంగ్రెస్ ఎగవేసిందన్నారు. హామీల అమలుపై, సర్కారు చేస్తోన్న అక్రమాలపై ప్రశ్నిస్తున్నామని, తమ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్, హరీశ్ రావులకు నోటీసులు ఇచ్చిన ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోందన్నారు. ఇటీవలే కాళేశ్వరం కమిషన్ పేరుతో కేసీఆర్ ను విచారించగా, తాజాగా కేటీఆర్ ను సైతం ఏసీబీ విచారిస్తోందన్నారు. తాయు వేధింపులకు భయపడే వారం కాదని, కేటీఆర్ విచారణకు హాజరయ్యారన్నారు. కేటీఆర్ విచారణ సందర్భంగా ప్రభుత్వం తెలంగాణ భవన్ కు తాళం వేయడం దుర్మార్గమని, తమ కార్యకర్తలు, నాయకులను బయటికి రానివ్వకుండా అడ్డుకోవడం దారుణమన్నారు. తమ పార్టీ లోపాలను సవరించుకుంటామని, తమ మీద ఎవరైనా దాడికి వస్తే కలిసికట్టుగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. కాగా, తమ పార్టీ ఎంపీ దామోదర్ రావు ఎంపీ లాడ్స్ నుంచి రూ.90 లక్షలు నవదుర్గ ఆలయ అభివృద్ధి కోసం ఇచ్చారన్నారు. అలాగే జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత సురేష్ మరో రూ.10 లక్షలు ఇచ్చారన్నారు.

## జిల్లా టిఎన్‌జివిఏ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**అక్షర విజేత ఖమ్మం:**

ఖమ్మం లో తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటరినె రియన్స్ ( టిఎన్ జి వి ఏ) అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ నాటి సమావేశమునకు రాష్ట్ర సంఘ అధ్యక్షులు బింగి సురేష్, కార్యదర్శి పి. అభిషేక్ రెడ్డి . టి జి ఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు జిల్లా ఎన్జీవో నాయకులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఎలక్షన్ ఆఫీసర్ గా ఎర్రమళ్ళ. శ్రీనివాస రావు టీఎన్జీవోస్ పబ్లిసిటీ సెక్రటరీ జిల్లా టి.ఎన్.జి.వి ఏ సంఘం నూతన కార్యవర్గం ను ఏర్పాటు చేసుకున్నాము.అధ్యక్షులు :డి.వి. సత్యనారాయణ, కార్యదర్శి గా టీ. విజయరాణి, అసోసియేట్ అధ్యక్షులు గా వాల్య నాయక్,కోశాధికారి గా జి. నాగేందర్ ల తో పాటు సర్వశ్రీ వై. లక్ష్మన్ రావు, ఎస్. నవీన్, కె. స్వరూప, టి. కృష్ణ, బి. కొండలరావు, పి. టి. కిరణ్, ఏం. రాధాకృష్ణ, కె. శ్యామల, ఏం. డి. హమీద్ పాషా, టి. నాగరాజు, వి. రవీంద్రకుమార్, ఎస్. రమేష్, సి.హెచ్. మల్సూర్., జి. శివరామకృష్ణ, బి. రవికృష్ణ, ఎన్. వెంకటేశ్వర్లు,టి. మురళి కె. రోహిత్, ఏం. డి. అక్బర్ పాషా, కె. రామకృష్ణ. లను ఏక గ్రీవముగా ఎన్నుకోవడమైనది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె.శేషగిరిరావు , డి మంగయ్య ,టిఎన్జీవోఎస్ జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు బి శ్రీధర్ సింగ్ సహాయ కార్యదర్శి తాళ్లూరి శ్రీకాంత్ టౌన్ అధ్యక్షులు బి ప్రభాకర చారి కే మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక, శారీరక వికలాంగుల మధ్య ఉప ముఖ్యమంత్రి భట్టి జన్మదిన వేడుక



**అక్షర విజేత ఖమ్మం:**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు ఈరోజు ఖమ్మంలో ఉద్యోగుల ఆధ్వర్యంలో బల్లెపల్లి సమీపంలో ఉన్న మదర్ మదర్ తెరిసా మానసిక, శారీరక వికలాంగుల ఆశ్రమంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మధ్యాహ్నం స్నాక్స్, డ్రింక్స్ ఇతర ఆహార పదార్థాలు అందజేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుక పేదలు, వికలాంగుల మధ్య జరిపించడం సంతోషంగా ఉందని జడ్.ఎస్.జయపాల్. అన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికీ నిరంతరం పేదల అభివృద్ధి, సంక్షేమం పైనే అయన దృష్టి ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం ఆయనకు ఉద్యోగ సంఘాల నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగానే ఆశ్రమ నిర్వాహకులు ఉప ముఖ్యమంత్రి భట్టి ని దీవించారు. ఇలాంటి వేడుకలు మున్ముందు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను కూడా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సగ్గుర్తి ప్రకాశరావు, బూసా చంద్రశేఖర్, కోటపాటి రుక్మారావు, కందుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల పై జరిగిన దాడిని నిరసిస్తూ జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం విధులు బహిష్కరణ




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

ఈనెల 14న హైదరాబాదులోని సిటీ సివిల్ కోర్టు సంబంధించిన న్యాయవాదులు పి నారాయణ, శైలేష్ సక్సేన లపై దారుణంగా దాడి జరిగిన నేపథ్యంలో న్యాయవాదులపై నిరంతరం జరుగుతున్న దాడులను నిరసిస్తూ వికారాబాద్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూలి బస్వరాజు ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు అందరితో కలిసి విధులు బహిష్కరణ చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సమావేశ హాల్లో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం సత్వరమే తీసుకొచ్చి న్యాయవాదులు వారి వ్యక్తిగతమైన పనుల కోసం వాళ్ళ జీవితాన్ని ఫణంగా పెట్టట్లేదు సమాజంలో ఉన్నటువంటి రుగ్మతల విషయమై సామాన్యుడికి న్యాయం కోసం కొట్లాడే కార్యక్రమంలో వాళ్ల విధుల నిర్వహణకు అడ్డుపడి వాళ్ళ పైన చేస్తున్న దాడులకు నిరసనగా ఈ బందుకు పిలుపు ఇచ్చామని అన్నారు. తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం తెచ్చి వాళ్ళకి న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూలి బస్వరాజ్, జనరల్ సెక్రెటరీ పి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏ శంకరయ్య, జాయింట్ సెక్రెటరీ పి ఆనంద్, సీనియర్ న్యాయవాదులు కమల్ రెడ్డి , గోపాల్ రెడ్డి, లవకుమార్, బి శంకరయ్య, మాధవరెడ్డి ,జిల్లా లీగల్ సేల్ చైర్మన్ టి వెంకటేష్ వివిధ న్యాయవాదులు పాల్గొన్నారు.

# నీట్ ఫలితాల్లో డాక్టర్స్ మెడికల్ అకాడమీ ప్రభంజనం

**జాతీయ స్థాయిలో 307వ ర్యాంకు**
**ఓపెన్ కేటగిరిలో స్టేట్ 11వ ర్యాంకు**
**మీడియా సమావేశంలో డాక్టర్స్ మెడికల్ అకాడమీ యాజమాన్యం రాయల సతీష్ బాబు, ఈగ భరణి కుమార్.**



**అక్షర విజేత ఖమ్మం:**

జాతీయస్థాయిలో ఎన్.టి.ఎ నిర్వహించిన నీట్ పరీక్షా ఫలితాల్లో ఖమ్మం డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారని ఖమ్మం డాక్టర్స్ మెడికల్ అకాడమీ యాజమాన్యం రాయల సతీష్ బాబు, ఈగ భరణి కుమార్ అన్నారు. ఖమ్మంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ ప్రాంగణంలో ఆదివారం అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినులతో కలసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్స్ మెడికల్ అకాడమీ యాజమాన్యం రాయల సతీష్ బాబు, ఈగ భరణికుమార్ లు మాట్లాడుతూ.. శనివారం విడుదల చేసిన నీట్ ఫలితాల్లో తమ విద్యార్థిని తూము వెన్నెల 626 మార్కులతో జాతియ స్థాయిలో 307వ ర్యాంకు సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంకు సాధించి ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా నిలిచి "డాక్టర్స్ మెడికల్ అకాడమి" కీర్తి పథాకాన్ని జాతీయ స్థాయిలో రెపరెపలాడించిందని అన్నారు. అదేవిధంగా ద్వితీయ స్థానంలో రిషిక శర్మ 588 మార్కులతోను, ప్రియాంక ఎస్.టి కేటగిరీలో ఆల్ ఇండియా 171 ర్యాంక్ సాధించిందన్నారు. మా డాక్టర్స్ మెడికల్ అకాడమి ద్వారా అత్యుత్తమ మార్కులు సాధించిన వారిలో 500 మార్కులపైన 6 గురు, 450 పైన 21 మంది, 400 మార్కుల పైన 62 మంది, మొత్తంగా 122 మందికి పైగా ఎంబిబిఎస్ గవర్నమెంట్ సీట్లు సాధిస్తున్న ఏకైక సంస్థ డాక్టర్స్ మెడికల్ అకాడమీ అన్నారు. 2024 లో 108 గవర్నమెంట్ ఎంబీబీఎస్ సీట్లు, 2023 లో 95, 2022 లో 75 మందికి ఎంబీబీఎస్ సీట్లు తెచ్చి రాష్ట్రం మొత్తంలో ఎంబిబిఎస్ సీట్ల కి కేరాఫ్ అడ్రస్ గా డాక్టర్స్ మెడికల్ అకాడమీ నిలిచిందన్నారు. తమ సంస్థ ప్రారంభించిన దగ్గర నుండి ప్రతి ఏడాది కార్పొరేట్ విద్యతో పోటీపడుతూ ఖమ్మం కేంద్రంగా వేలాది మంది విద్యార్థినులను వైద్యులుగా తీర్చిదిద్దిన ఘనత తమ సంస్థకు దక్కుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, భోధనానుభవం కలిగిన మేనేజ్మెంట్, ప్రతి విద్యార్థినిపై వ్యక్తిగత శ్రద్ద మూలంగానే ఇంతటి అత్యుత్తమ ర్యాంక్లు సాధించగలిగామన్నారు. ఈ విజయానికి కారకులైన అధ్యాపకులు, విద్యార్థినులు, తల్లిదండ్రులను వారు అభినందించారు. రాబోవు రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని ఫలితాలు సాధించి డాక్టర్ కావాలన్న విద్యార్థినుల కలలను నిజం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ర్యాంక్ సాధించిన విద్యార్థినులను ఘనంగా సత్కరించారు.

# జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలోఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



**-భారీ ఎత్తున రక్తదాన శిబిరం**
**-ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్**




**అక్షర విజేత ఖమ్మం:**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య మరియు శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.ఈ రక్తదాన కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు కూరపాటి కిషోర్ మరియు సుమారు 30 మంది యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదానం చేసినారు.అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్ కుమార్, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ , మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు మరియు శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి,మిఠాయిలు పంచి సంబురాలు చేసినారు.అనంతరం వారు మాట్లాడుతూ....ప్రజా నాయకులు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ప్రదాత భట్టి విక్రమార్క అని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం స్థాపనే ధ్యేయంగా ఆహర్నిశలు శ్రమిస్తున్న శ్రామికుడు భట్టి విక్రమార్క అని కొనియాడారు.పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో రాజకీయంగా ఒక కొత్త ఒరవడిని సృష్టించి పేద ప్రజలకు ధైర్యం కల్పించిన భట్టి విక్రమార్క నిత్యం చెరగని చిరునవ్వుతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు శ్రేణులతో కలిసి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్,మద్దినేని రమేష్,నూకరపు వేంకటేశ్వరరావు, కమతం రామకృష్ణ, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర మైనారిటీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్, మాజి యం పి టి సి నల్లమోతు లక్ష్మయ్య,యూసఫ్, రజ్జీ,మహమూద్, మున్నా, జహీర్ భాయ్, సాదే శంకర్, యాసబోయిన శ్రీశైలం, బెజ్జం గంగాధర్, జాని, గోపాల్ , ముజాహిద్దీన్, రమణ, విప్లవ కుమార్ పటేల్, గద్దం వెంకటయ్య, చల్లా ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప,ఊరుకొండ చంద్రిక, భవాని, నీలవేణి, బలుసు లక్ష్మీ, సుగుణ, కె సుగుణ, నీలవేణి,నల్లమోతు రవి, జ్యోతి, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# దోషులందరినీ అరెస్ట్ చేయండి

**మోర్తాడ్లో గ్రామస్తుల నిరసన- జాతీయ రహదారిపై రాస్తారోకో**



**అక్షర విజేత, మోర్తాడ్ :**

ఇటీవల మోర్తాడ్ లో జరిగిన సంఘటన విషయంలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జాతీయ రహదారిపై బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తా రోకో చేపట్టారు. నాలుగు రోజుల క్రితం గ్రామానికి చెందిన రొయ్యల సురేష్ ను ఒక వర్గానికి చెందిన 40 మంది యువకులు దారి కాచి దాడి చేశారు. తీవ్ర గాయాలైన ఆయన ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు. ఈ సంఘటన విషయంలో పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. అయితే కేవలం ఆరుగురు పైన మాత్రమే చర్యలు చేపట్టి మిగతా వారిని వదిలేయడం పట్ల నిరసన వ్యక్తం చేసిన గ్రామస్తులు సోమవారం మూకుమ్మడిగా తరలివచ్చి జాతీయ రహదారిపై బైఠాయించారు. దోషులు అందరిని అరెస్ట్ చేసే వరకు నిరసన విరమించేది లేదంటూ పట్టుబట్టారు. ఎవరి ఒత్తిళ్లకు లోనై కేసును నీరు కారుస్తున్నారంటూ నిలదీశారు. ఆర్మూర్ భీంగల్ సిఐ లతోపాటు మిగతా పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సిబ్బంది అక్కడికి చేరుకుని గ్రామస్తులను శాంతింప చేసే ప్రయత్నం చేశారు. మిగతా వారిని అదుపులోకి తీసుకునే వరకు రాస్తారోకో విరమించమని గ్రామస్తులు పట్టు పట్టడంతో 24 గంటల్లోగా వారిని అదుపులో తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న అనేక అంశాలపై గ్రామస్తులు పోలీసులకు వివరించారు. అనామక వ్యక్తులు వచ్చి గ్రామంలో సంచరిస్తున్నారని, ఏలాంటి దాడులు జరుగుతాయో అంటూ అనుక్షణం భయభ్రాంతులకు లోనవుతున్నామని గ్రామస్తులన్నారు . అధిక సంఖ్యలో పోలీసులను రప్పించి గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించాలని ప్రతి ఇంటిని సోదా చేయాలని ఇతర ప్రాంతాల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా వచ్చి రహస్యంగా ఉంటున్న వారిని గ్రామం నుండి తరలించాలని కోరారు. అర్ధరాత్రి అయినా కూడా గ్రామంలోని పలు రోడ్లపై మోటార్ సైకిల్లని ఆపుకొని యువకులు జల్సాలు చేసుకుంటున్నారని ఏదైనా అత్యవసర పని వచ్చి బయటకు వస్తే ఆ రోడ్డుపై వెళ్లాలంటే భయమేస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది చూసి చూడనట్టుగా ఎందుకు వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. అనేక సంవత్సరాలుగా శాంతియుతంగా ఉంటున్న మోర్తాట్లో ఇలాంటి పరిస్థితులు ఎందుకు ఉత్పన్నవుతున్నాయని దీని విషయంలో నిగ్గ తేల్చాలంటూ పట్టుబట్టారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిందితులందరినీ అదుపులకు తీసుకోవాలని గ్రామస్తులు కోరడంతో పోలీసులు అంగీకరించారు. ఒకవేళ అలాంటి చర్యలు కనిపించకపోతే మళ్లీ ఆందోళన చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు. అనంతరం రాస్తా రోకో ను గ్రామస్తులు విరమించడంతో రోడ్డుకు రెండు వైపులా భారీగా నిలిచిపోయిన వాహనాల రాకపోకలను పోలీసులు పునరుద్ధరించారు.



# వైద్య కళాశాలల అభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్ష !

అక్షర విజేత, హైదరాబాద్:

రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న 34 ప్రభుత్వ వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైన కార్యాచరణ ప్రణాళికను తక్షణం రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలోని ప్రతీ వైద్య కళాశాల పరిస్థితిని సమీక్షించేందుకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఆ కమిటీ ప్రతి కళాశాలను ప్రత్యక్షంగా సందర్శించి, సమగ్ర వివరాలతో నివేదిక సమర్పించాలన్నారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) లేవనెత్తిన సమస్యలపై ముఖ్యమంత్రి తాజాగా తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ% ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉద్యోగ నియామకాలు, బోధన సిబ్బంది ప్రమోషన్లు, అనుబంధ ఆసుపత్రుల్లో పడకల పెంపు, అవసరమైన వైద్య పరికరాల సమకూర్పు, ఖాళీ పోస్టుల భర్తీ వంటి అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో ఎలాంటి జాప్యం చేయదని, అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేస్తామని చెప్పారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి రావాల్సిన నిధులు, అనుమతుల విషయాలు ఉంటే వెంటనే తెలియజేయాలని అధికారులకు సూచించారు. వాటిని పరిష్కరించేందుకు కేంద్ర మంత్రి జేపీ నడ్డా, సంబంధిత అధికారులతో సంప్రదిస్తామన్నారు. ఇదే సందర్భంలో నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఓ ఆప్షనల్ సబ్జెక్టుగా ప్రవేశపెట్టాలని సీఎం సూచించారు. జపాన్‌లో నర్సింగ్ సిబ్బందికి భారీగా డిమాండ్ ఉందని, దీనికి జపాన్ ప్రభుత్వం నుంచి మద్దతు లభించనుందని తెలిపారు. ఇక ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల పని సమయాల పర్యవేక్షణకు ప్రత్యేక యాప్ వినియోగంపై అధ్యయనం చేయాలన్నారు. విద్యా, వైద్య రంగాలు రాష్ట్రాభివృద్ధికి కీలకమైనవని గుర్తుచేసిన సీఎం, ప్రతి నెల మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# వేగంగా కోలుకున్న భారత ఈక్విటీ మార్కెట్లు

స్మాల్ క్యాప్‌లు బలవంతపు అవకాశాలుగా రూపొందుతున్నాయన్నారు. 4 ఆదాయాల సీజన్ ముగిసే సమయానికి, స్మాల్-క్యాప్ విభాగంలో అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయన్నారు. 25లో, టాప్ 250 స్మాల్-క్యాప్ కంపెనీలలో 74రెండంకెలలో రిటర్న్ ఆన్ క్యాపిటల్ ఎంప్లాయిడ్‌ను నివేదించాయి. ఇది మంచి వ్యాపార ప్రాథమికాలను కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగు పరుస్తుందని సూచిస్తుందన్నారు. మెరుగైన వాల్యుయేషన్‌ల వద్ద నాణ్యమైన పేర్లను కూడబెట్టుకునే అరుదైన అవకాశాన్ని అందిస్తున్నాయి. అధిక-రిస్క్, అధిక-రివార్డ్ ప్రొఫైల్‌కు పేరుగాంచిన స్మాల్ క్యాప్‌లు తరచుగా పెట్టుబడిదారుల పోర్ట్‌ఫోలియోలలో విస్మరించబడుతున్నాయి. అయితే కథనంలో మార్పును మనం చూస్తున్నాము. అస్థిరత సడలింపుతో, పోర్ట్‌ఫోలియోలు అధిక రిస్క్ ఆకలికి తెరుచుకుంటున్నందున పెట్టుబడిదారుల సెంటిమెంట్‌లో సానుకూల మార్పు ఉందన్నారు. ఈ పరివర్తన విస్తృత సూచికలలో ప్రతిబింబించింది. గత నెలలో నిఫ్టీ 50 స్వల్పంగా 2.6 లాభపడగా నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 ఆకట్టుకునే 14.7% లాభపడిందన్నారు.

స్మాల్ క్యాప్స్ కు దీర్ఘకాలిక కేసు కూడా అంతే ఆకర్షణీయంగా ఉందన్నారు. గత ఏడు సంవత్సరాలుగా, స్మాల్ క్యాప్ విభాగం 27.6% 4 సమ్మిళిత వార్షిక వృద్ధి రేటును అందించింది, ఇది ఇతర మార్కెట్ విభాగాలను అధిగమించిందన్నారు. స్మాల్ క్యాప్స్ %దీఖీ×%, హెల్త్‌కేర్ వంటి రంగాలలో , విద్యుత్ వంటి రంగాలలో విస్తరించి ఉన్న విస్తృత, వైవిధ్యమైన విశ్వానికి బహిర్గతం చేస్తాయి, ఇవి విస్తృత శ్రేణి అధిక-సంభావ్య పెట్టుబడి అవకాశాలను అందిస్తాయి. ఇంకా, అనేక రంగాల ధోరణులు స్మాల్ క్యాప్స్ కు అనుకూలంగా ఉన్నాయని నిరూపించబడుతున్నాయి. ఇటీవలి రేటు తగ్గింపు చిన్న-స్థాయి లు, టైర్ 2-3 బ్యాంకులకు ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు, ఎందుకంటే ఇవి ఎక్కువగా టోకు నిధులతో ఉంటాయన్నారు. ప్రపంచ స్థాయిలో, పరస్పర సుంకాల చర్చలు చైనా ప్లస్ వన్ వ్యూహాన్ని వేగవంతం చేయడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరంగా నిరూపించబడ్డాయన్నారు. ఇది అనేక బహుళజాతి కంపెనీలను తమ సరఫరా గొలుసులను భారతదేశం వైపు మళ్ళించడానికి ప్రేరేపించిందన్నారు. దేశం ప్రపంచ తయారీ కేంద్రంగా ఉద్భవించడంతో, ఫలితంగా పారిశ్రామిక విస్తరణ చిన్న క్యాప్ తయారీ కంపెనీలకు ప్రతికూలంగా ఉంటుంది, వృద్ధికి సిద్ధంగా ఉన్నవారికి స్కేలబిలిటీ, విస్తరణను ప్రోత్సహిస్తుందన్నారు. నేటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్ ల్యాండ్‌స్కేప్‌లో, స్మాల్ క్యాప్‌లు సంపాదన సామర్థ్యం, స్థూల టెయిల్‌విండ్‌ల మద్దతు, ఆకర్షణీయమైన వాల్యుయేషన్‌ల మద్దతుతో నడిచే విభిన్నమైన ఎక్స్‌పోజర్‌ను అందిస్తాయి. దీర్ఘకాలిక హొరిజోన్, రిస్క్ అప్పిట్ ఉన్న పెట్టుబడిదారులకు, ప్రస్తుత మార్కెట్లు అవకాశవాదంగా కనిపిస్తాయన్నారు. ఈ వైవిధ్యమైన స్మాల్ క్యాప్‌ల ప్రపంచంలో పోర్ట్‌ఫోలియోలను తిరిగి అంచనా వేయడానికి, కేటాయింపులను బలోపేతం చేయడానికి అవకాశం ఉందన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

ప్రజావాణిలో పాల్గొని వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి.
జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు తూడి మెఘా రెడ్డి, అదనప కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 90 ఫిర్యాదులు వచ్చాయి. స్థానిక శాసన సభ్యులు సైతం ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నీటి సమస్య తీర్చిన ఎలకంటి వినోద్!!

అక్షర విజేత ,శివంపేట.



శివంపేట మండల కేంద్రంలోని గుండ్లపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మరియు అంగన్వాడి పాఠశాలలో నీటి సమస్య ఉందని, ప్రభుత్వ పాఠశాల టీచర్లు అంగన్వాడీ టీచెర్ నీటి సమస్య ఉందని ఎలకంటి వినోద్ దృష్టికి తీసుకువెళ్లారు. వారి కోరిక మేరకు సొంత డబ్బులతో కేబుల్, మరియు మోటార్ ను బాగు చేయించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల టీచర్లు, గ్రామస్తులు నేల కంటి వినోద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పునూతల దత్తు, మస్కూరి సత్యనారాయణ, గడ్డం సతీష్, పాఠశాల చైర్మన్ తాటి శ్రీనివాస్, సూరారం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అటహాసంగా ప్రారంభమైన మస్కిల్ మాట్రిక్స్ జిమ్



అక్షర విజేత ఖమ్మం టౌన్ ః-

ఖమ్మం నగరంలో వైరా రోడ్ లో రామ్ రాజ్ కాటన్ షోరూం పక్కన మస్కిల్ మాట్రిక్స్ ఫిట్నెస్ హబ్ ప్రారంభమైనది. తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు తుమ్మల యుగంధర్ చేతులమీదుగా జిమ్ ప్రారంభమైనది. ఖమ్మం పట్టణ పౌరులకు అందుబాటులో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని నిర్వాహకులు డాక్టర్ అశోక్,రామకృష్ణ తెలిపారు. ఇందులో ఓపెనింగ్ ఆఫర్ 45 రోజుల వరకు ఉంటుందని తెలిపారు. జనరల్ ప్యాకేజెస్ మరియు పర్సనల్ ప్యాకేజెస్ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల యుగంధర్ కాంగ్రెస్ ప్రముఖ నాయకులు దీపక్ చౌదరి మొదలగున వారు పాల్గొన్నారు.



## డాక్టర్ ఆరిఫ్ కు సుమన్ టీవీ 2025 డాక్టర్స్ అవార్డు ప్రధానం

అక్షర విజేత ఖమ్మం:



ఖమ్మం జిల్లా ప్రముఖ ఆర్థోపెడిక్ మరియు కీళ్ల వ్యాధి నిపుణులు డాక్టర్ ఆరిఫ్ కి సుమన్ టీవీ 2025 డాక్టర్ అవార్డ్స్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు హైదరాబాద్ నోవా టెల్ హొటల్ లో జరిగిన అవార్డు ఫంక్షన్లో 11 సంవత్సరాల సేవకు గాను అవార్డు ప్రదానం చేయటం జరిగింది ఖమ్మం జిల్లా సింగరేణి హాస్పిటల్ లో తన వైద్య వృత్తిని ప్రారంభించి అక్కడ ఎంతోమంది సింగరేణి ఉద్యోగుల కు వైద్య సేవలు అందించి ఖమ్మం కు చెందిన ప్రముఖ హాస్పిటల్ లో పనిచేసే సొంతగా షిఫా హాస్పిటల్ స్థాపించి అంతర్జాతీయ స్థాయి పరిమాణాలతో కీళ్ల మార్పిడి వెన్నుముక సర్జరీస్ ఆర్తోస్కోపీ సర్జరీ లు మరియు కీళ్ల వ్యాధి నిపుణులుగా మంచి పేరు ప్రఖ్యాతి సంపాదించారు వారి సతీమణి డాక్టర్ అస్మా గారు స్త్రీ మరియు ప్రసూతి వైద్య నిపుణురాలు నార్మల్ డెలివరీ మరియు సంతాన సమస్యల నిపుణురాలు.

## దాట్ల హై స్కూల్ లో బాలికల టాయిలెట్స్ ప్రారంభించిన స్పెషల్ ఆఫీసర్ మరియు హెచ్ ఎమ్ కొమ్మవరపు కృష్ణయ్య



అక్షర విజేత దాట్ల:

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో ఎమ్ ఎల్ ఏ కోట నిధులు పది లక్షలలో ఐదు లక్షలు బాలికల మరుగు దొడ్లు( టాయిలెట్స్ ), మరో ఐదు లక్షలు ప్రహరీ నిర్మాణాలు చేయడం జరిగింది. ఈ రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య చేతుల మీదుగా బాలికల టాయిలెట్స్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా హెచ్ ఎమ్ మాట్లాడుతూ గత సంత్సరం 2024 అక్టోబర్ లో వచ్చిన వరదల వల్ల ప్రహరీ గోడలు కూలి పోవడం, పాఠశాలలోకి నీరు వచ్చి అనేక వస్తువులు నష్టపోవడంను స్థానిక ఎమ్ ఎల్ ఏ రాంచంద్రు నాయక్ పరిశీలించి,చలించి,పదిలక్షలు మంజూరు చేశారు. బాలికల టాయిలెట్స్ను గుండ్లాల ఐలయ్య నిర్మించారు. ప్రహరీని మద్రు శ్రీనివాస రావు, పొడిశెట్టి వెంకట నారాయణ, కోడి శ్రీను నిర్మించారు, మా పాఠశాలకు సహాయ సహకారం అందించిన ఎమ్ ఎల్ ఏ కి ప్రత్యేక ధన్యవాదములు మా పాఠశాల తరుపున తెలియ చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఐలయ్య, గ్రామ కార్యదర్శి భూలక్ష్మి, కారోబార్ కంట్లం మరియు పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, ప్రేమ్ కుమార్, రామయ్య, రోషిణి, యాక స్వామి, రిషిత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

అక్షర విజేత, మోర్తాడ్ :

కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో మెట్‌పల్లికి చెందిన సిరి పిల్లల హాస్పిటల్, తపస్ అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చిలుక చైతన్య సుమారు 80 మందికి పైగా పిల్లలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ చిలుక చైతన్య నావజాత శిశువు నుండి 14 సంవత్సరాల వయసు వరకు శారీరకంగా, మానసిక ఆరోగ్య కరమైన పెరుగుదల ముఖ్యం అని, ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్, వైరల్ వ్యాధుల ముప్పు పొంచి ఉందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్వంత గ్రామంలో ఉచితంగా వైద్య సేవలు అందించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్న డాక్టర్ చిలుక చైతన్యకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్వర్యంలో సన్మానం చేసి కృతజతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కమ్మర్ పల్లి ఏఎంసీ వైస్ ఛైర్మెన్ సుంకేట్ బుచ్చన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు భోగ రామస్వామి తపస్ అధ్యక్షులు కిషన్, సెక్రటరీ రమేష్, శంకర్, రామకృష్ణ రెడ్డి, కిషన్ రెడ్డి, మధు పాల్గొన్నారు.

## డీసీఎం వ్యాన్ లోఅక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టివేత

అక్షర విజేత, గణపురం:



గణపురం మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల పరిధిలోని కర్కపల్లి జాతీయ రహదారి వద్ద ఆదివారం ఉదయం పశువులను అక్రమంగా తరలిస్తుండగా డీసీఎం వ్యాను పట్టుకున్నామని ఎస్సై రేఖ అశోక్ తెలిపారు. భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామం నుంచి 29 పశువులను వ్యానులో కుక్కి ఎక్కించి హన్మకొండకు తరలిస్తుండగా పట్టుకున్నామని ఆయన తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న సిద్దిపేట జిల్లాకు చెందిన డ్రైవర్ బుజ్జూర్ కుమార్, వరంగల్ కు చెందిన యజమాని మహమ్మద్ ముజ్జు మిళ్లపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. కాగా పట్టుకున్న పశువులను భూపాలపల్లి మండలం రాంపూర్ గోశాలకు తరలించినట్లు ఎస్సై రేఖ అశోక్ తెలిపారు.

## శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామికి వెండి గొడుగు ధనస్సు విల్లుకొరకు నగదు అందజేత



**అక్షర విజేత,గణపురం:**

గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజ కార్యక్రమం అనంతరం గణపురం వాస్తవ్యులు రాచర్ల సరోజన ఆనందం దంపతులు శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారికి వెండి గొడుగులు,వెండి ధనస్సు,విల్లు తయారీ కొరకు రూ.40,000 నగదు ను ఆలయ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి అందజేశారు.ఈ సందర్భంగా రాచర్ల ఆనందం మాట్లాడుతూ మన గణపురం గ్రామంలోని రామాలయం ఎంతో అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని ఆ అభివృద్ధిలో భాగంగా నా వంతుగా శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామికి వెండి గొడుగులు, విల్లు, ధనస్సును అందజేయటం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కమిటీ, సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్, బండారు శంకర్, బటిక స్వామి, మాదాస్ అర్జున్, బూర రాజగోపాల్, మాదాస్ మొగిలి,దయ్యాల భద్రయ్య, పాండవుల భద్రయ్య, ఉయ్యాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి 1 లక్ష విరాళంగా అందించిన బట్టు శ్రీనివాస్ ముదిరాజ్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి బేడ బుడగ జంగాల కాలనీలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఆలయ (గుడి) నిర్మాణానికి 1,00,000/-రూపాయలు యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తులో బేడా బుడగ జంగాల కులస్తులకు అండగా ఉంటానని మాల్ గ్రామపంచాయతీ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సేవాదళ్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల వెంకటేష్ గౌడ్, బేడ బుడగ జంగాల సంగం అధ్యక్షులు కడమంచి రాజు, ఉపాధ్యక్షులు ఆనరాశి రాజు, ప్రధాన కార్యదర్శి ఆనరాశి శ్రీనివాస్, కార్యదర్శి ఆనరాశి మురళి, కడమంచి శివ, యూత్ అధ్యక్షులు ఇప్ప అంజి, ఉపాధ్యక్షులు మోతే రమేష్, మిరియాల కృష్ణ, మిర్యాల రమేష్, కడమంచి జంగయ్య, కడమంచి యాదగిరి, నిదాన కవి శివ, ఇప్ప కృష్ణ, ఇప్ప రామాంజనేయులు, ఇప్ప మహేందర్, మోతే కృష్ణ, మిర్యాల గోపి, ఇప్ప శివ, కడమంచి శివశంకర్, కడమంచి వినయ్, ఆనరాశి అజయ్, ఇప్ప అంజి, స్వరాజ్, ఇప్ప రాజు, ఆనరాసి చందు, మోతే ఈశ్వర్, ఇప్ప సంజీవ, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ లో 57.46 శాతం ఉత్తీర్ణత

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి:**



నిజామాబాద్ జిల్లాలో 2024 - 25 విద్యాసంవత్సరానికి గాను గత మే నెలలో జరిగిన సప్లమెంటరీ పరీక్షలలో జిల్లాలో 57.46శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. జనరల్ సెకండియర్ లో మొత్తం 6,497 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 3,733 మంది విద్యార్థులు పాస్ అయి 57.46శాతం ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. అలాగే వోకేషనల్ సెకండియర్ లో మొత్తం 899 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 503 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని మొత్తం 55శాతం మంది ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. అలాగే మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 10,098 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 5,851 మంది విద్యార్థులు పాస్అయ్యారని, 58శాతం ఉత్తీర్ణత సాధించారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు. అలాగే ఒకేషనల్ మొదటి సంవత్సరంలో 1,420 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 903 మంది విద్యార్థులు పాసై 63.59శాతం ఉత్తీర్ణత సాధించారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు. రాష్ట్ర మొత్తం మీద రెండవ సంవత్సరంలో ఉత్తీర్ణత శాతం 20వ స్థానంలో ఉండగా, మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం 26వ స్థానంలో ఉందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు. కాగా పరీక్షలకు హాజరైన విద్యార్థులు తమ జవాబు పత్రాలను రీవాల్యుయేషన్, వెరిఫికేషన్ చేసుకోవాలనుకునే వారు ఈనెల 17 నుండి 23వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసము, వెల్కమ్ డే కార్యక్రమం

**అక్షర విజేత ఇల్లంతకుంట:**



మండలంలోని వంతడుపుల గ్రామంలో సోమవారం ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాల్లో భాగంగా సామూహిక అక్షరాభ్యాసము,వెల్కండేలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. సామూహిక అక్షరాభ్యాసంలో భాగంగా పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. అలాగే వెల్కమ్ డే లో భాగంగా పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల కృత్యాలతో పాఠశాల వైపు ఆకర్షితులను చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్నరాణి,ఉపాధ్యాయులు సరిత, అంగన్వాడి ఉపాధ్యాయులు పద్మశ్రీ, విజయలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు చిన్నారి విద్యార్థులు పాల్గొనడం జరిగింది .

# గిరిజన తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ!

**నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో.!!**

**అక్షర విజేత, శివంపేట.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొత్తపేట రూప్ల తండాలో సోమవారం నాడుశివంపెట్ మండల సీనియర్ నాయకులుపులిమామిపులిమామిడి నవీన్ గుప్తా,ఆధ్వర్యములో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి మాట్లాడుతూఇందిరమ్మ రాజ్యంలో ఇండ్ల కోసం ఎదురు చూడవద్దని ఉద్దేశంతో పేదవాడు సొంతింటి కలను సాకారం చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంపికైన లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని వారు వివరించారు.లబ్ధిదారులు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.గత పది సంవత్సరాలు బి ఆర్ఎస్ భుత్వం చేయలేని సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని వారు వివరించారు.అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని వారు అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్ నాయని వేణుగోపాల్ రెడ్డి,రాష్ట్ర నాయకులు చింతల



కరుణాకర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీ కాంతారావు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు,కమలా పుల్ సింగ్,మండల పార్టీ నాయకులు వారాల గణేష్,రాఘవరెడ్డి,యువ నాయకులు బుర్ర మురళి గౌడ్,పెద్దపులి సతీష్,పార్టీ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్,నాయకులు ,దుర్గ నాయక్,వంజరి గౌరీ శంకర్,ఇసు గారి అరుణ్,ఈసారపు రాజు గౌడ్,నారాయణ,కొత్తపేట శివరామ గౌడ్,లస్కరిఆంజనేయులు,సోను,తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**అక్షర విజేత ఇల్లంతకుంట:**

సీఎంఆర్ఎఫ్ తో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రోజున మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 41 మంది అనారోగ్య కారణాలతో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా 1108000 రూపాయల చెక్కులను బాధితు కుటుంబాలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,నాయకులు పసుల వెంకటి,ఐరెడ్డి మహేందర్ రెడ్డి,చల్ల నారాయణ, ఎలక రామస్వామి,మామిడి నరేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధగోని తిరుపతి పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ నవీన్



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మాపూర్ లో ఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేస్తున్న నవీన్ వాళ్ళ తల్లి చెల్లి జ్ఞాపకార్థం స్థానిక ఆర్ అండ్ ఆర్ కాలనీ, పల్లెపహాడ్ గ్రామానికి చెందిన ఇద్దరు అనాథ పిల్లలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది లక్ష్మా పూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ నవీన్ వాళ్ళ తల్లి చెల్లి ఇద్దరు చిన్నప్పుడు మరణించారు. వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నిరుపేదలకు ఒక పదివేల రూపాయలు పది సంవత్సరాల నుండి అందజేయడం జరుగుతుంది. ఈ సోమవారం పల్లెపహాడ్ లో ఈ మధ్యనే తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు చిన్నారులకు 10000రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుటుంబ సభ్యులు, డాక్టర్ ఎల్లం,ఆపన్న హస్త మిత్ర బృందం సభ్యులు,గ్రామస్థులు సింగారం కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తుల పంపిణీ




**అక్షర విజేత ,గణపురం:**

గణపురం మండలం బుద్ధారం గ్రామంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ విద్యార్థులకు పాఠ్యపుస్త కాలు,ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఈ సంవత్సరం చదువులో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకుపాఠ్య పుస్తకాలు దుస్తులను పంపిణీ చేశారు.

## ఇసుక అక్రమ దారులపై ఎక్సైజ్ కోర్టు మేజిస్ట్రేట్ ఐదుగురు వ్యక్తులపై పనిష్మెంట్

**ఎనిమిది వేల రూపాయలతో పాటు స్వచ్ఛభారత్ చేయించిన మెజిస్ట్రేట్**



**అక్షర విజేత: చిగురుమామిడి**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఇసుక అక్రమ రవాణా చేసిన ఐదుగురు వ్యక్తులపై కరీంనగర్ ఎక్సైజ్ మేజిస్ట్రేట్ ఒక్కొక్కరికి 8 వేల రూపాయలతో పాటు స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద సోమవారం చిగురుమామిడి మండలంలోని ప్రభుత్వ హైస్కూల్లో స్వచ్ఛభారత్ బల్ల మధు, బురికి ప్రభాకర్, పల్లం నరసయ్య, పైసా అజయ్, అంబిగల్ల వీరమ్మ లకు పనిష్మెంట్ కింద ఒక్కొక్కరు రెండు మొక్కలు చొప్పున చిగురుమామిడి ప్రభుత్వ హైస్కూల్లో మొక్కలు నాటారు ఈ కార్యక్రమం స్థానిక ఎస్.ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఇసుక అక్రమ రవాణా చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు చేపడతామని ఎస్.ఐ తెలిపారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి - మర్కంటి కనకయ్య

**అక్షర విజేత గజ్వేల్:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మర్కంటి కనకయ్య ముదిరాజ్ అన్నారు.సోమవారం గజ్వేల్ లో మర్కంటి కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చట్టబద్ధంగా, శాస్త్రీయంగా ఎన్నికలు జరపాలి అని అంతరించి పోతున్న బీసీ కుల చేతి వృత్తులవల్ల చితికి పోతున్న బీసీల బ్రతుకుల భాగుకై ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అధిక నిధులు కేటాయించాలి. జాబ్ క్యాలెండర్ ఊహల్లోనే కాకుండా,ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారంగా 42 శాతం రిజర్వేషన్లతో బీసీలకు ఉద్యోగాలు కల్పించాలి. విద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించి, జ్యోతిబా పూలే విదేశీ విద్యా నిధి పథకం కోటా పెంచి,రాజీవ్ యువవికాసం పథకంలో ఎంపికైన వారికి నిధులు విడుదల చేయాలి.

## అమ్మ మాట అంగన్ వాడి బాటు



**అక్షర విజేత ఖమ్మం:-**

19వ డివిజన్ 4వ సెంటర్ అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ చేతుల మీదుగా అంగన్వాడి స్కూల్లో 3o పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయడం మరియు బర్త్డే సెలబ్రేషన్ చేయడం మరియు 3o, 4o పిల్లల ఇండ్లను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఏ. నాగమణి, టి.నాగమణి, తల్లులు, పిల్లలు మరియు పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, విజయలక్ష్మి, రాజు, వరికోటి భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం





**అక్షర విజేత గరిడేపల్లి**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామంలో కొలువుదీరిన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ 25వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం స్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ అర్చకులు వంగిపురం వినయ్ ఆచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి మంగళ స్నానాలు,అభిషేకాలు చేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని పండితుల వేద మంత్రోచ్చార ణల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు.సుప్రభాతం, తోరణ అలంకరణ,ప్రబోధిత, ఆరగింపు,మూల విరాట్ లకు అభిషేకం,అలంకరణ,సహస్ర కుంకుమార్చన,ఎదుర్కోలు, స్వామి కళ్యాణం చేశారు.అన్నదాన దాత రెడబోతు జగన్మోహన్ రెడ్డి స్వప్న దంపతులు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యడవల్లి చంద్ర శేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పయిడి మర్రి రంగనాథ్,ఎస్సై చలికంటి నరేష్,మాజీ సర్పంచ్ మూలగుండ్ల సీతారాంరెడ్డీ, ఆలయ మాజీ చైర్మన్ గుండ్ల సత్యనారాయణ రెడ్డి, మూలగుండ్ల సుధాకర్ రెడ్డి,ఆరే కృష్ణారెడ్డి,మీసాల యోహాన్, చాంది మియా పెండెం ముత్యాలు, బచ్చలకూరి కృష్ణ రామాంజిగౌడ్,గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి సన్మానం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఒకేషనల్ ఆఫీస్ అసిస్టెంట్ షిప్ కోర్సు మొదటి సంవత్సరం ఇంప్రూవ్మెంట్ పరీక్షలలో 500 మార్కులకు గాను అత్యుత్తమ 493 మార్కులు సాధించి నందుకు జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ సోమవారం తన కార్యాలయంలో సన్మానించారు. శ్రీహర్షినీని జిల్లా ఇంటర్ విద్యా అధికారి అభినందిస్తూ రెండవ సంవత్సరంలో కూడా అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ బుదిరాజ్ ను, ఒకేషనల్ ఆఫీస్ అసిస్టెంట్ షిప్ అధ్యాపకులను జిల్లా ఇంటర్ విద్య అధికారి అభినందించారు.

# పంట మార్పిడిపై దృష్టి సారించాలి

### ఆధునిక వ్యవసాయంతో లాభసాటిగా ఉండాలి.
### వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి జిల్లా రైతులు పంట మార్పిడి పై దృష్టి సారించి ఆధునిక వ్యవసాయంతో లాభసాటిగా ఉండాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి సూచించారు.

సోమవారం హైదరాబాద్ లోని ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సహచర మంత్రి వర్గంతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల రైతులతో ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించేందుకు స్థానిక శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వ్యవసాయ అధికారులు, రైతులు కలిసి నాగవరం రైతు వేదికలో హాజరయ్యారు.

రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు వ్యవసాయ రంగం పై దిశా నిర్దేశం చేయడమే కాకుండా ఖరీఫ్ పంటకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా ఇచ్చారు. కంప్యూటర్ మీట నొక్కి రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులను రాజును చేయడమే కాకుండా వ్యవసాయం పండగల జరగాలి అనే ఉద్దేశ్యంతో రైతులకు అన్ని విషయాల్లో అండగా ఈ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. ఈ రోజు నుంచి కేవలం తొమ్మిది రోజుల్లో రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు ఖాతాల్లో రైతు భరోసా జమ చేయడం జరుగుతోందన్నారు. రైతులు సాంకేతిక ఆధునిక వ్యవసాయం చేయాలని అప్పుడే రాష్ట్రం ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయి దేశంలో మొదటి స్థానంలో నిలుస్తుందని వెల్లడించారు.

అదేవిధంగా రైతులు సోలార్ ద్వారా పంపు సెట్లు నడిచే విధంగా ఏర్పాటు చేసుకోవాలని అందుకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.రైతులు పంట మార్పిడి పై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మెఘా రైతులతో మాట్లాడుతూ జిల్లాలో రైతులు ఒకే రకమైన వ్యవసాయం కాకుండా పంటల మార్పిడి పై దృష్టి సారించాలని, సూచించారు. ప్రజలకు నిత్యం అవసరమయ్యే కూరగాయల సాగు పప్పు ధాన్యాల సాగు పామాయిల్ సాగు వంటి పంటలపై దృష్టి సారించాలని తద్వారా రైతులు లాభసాటి వ్యవసాయాన్ని చేయవచ్చునారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు భరోసా విడుదల చేసి మీట నొక్కడం ద్వారా వనపర్తి జిల్లాలోని రెండు ఎకరాల లోపు భూమి ఉన్న134537 మంది రైతులకు రూ. 95.53కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. మిగిలిన రైతులకు రోజుకు కొంత మంది చొప్పున 9 రోజుల్లో వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. రైతులు ఆధునిక సేంద్రీయ వ్యవసాయం చేసేందుకు అనుభవజ్ఞులైన రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. రైతులు ప్రతి మంగళవారం రైతు వేదికలకు హాజరై ఆధునిక వ్యవసాయం పై శాస్త్రవేత్తల ద్వారా మెళుకువలు నేర్చుకోవడమే కాకుండా తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్, హార్టికల్చర్ అధికారి విజయభాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## విద్యార్థిని పి. శ్రీహర్షినిని అభినందించిన డిఐఇఓ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఒకేషనల్ ఆఫీసు అసిస్టెంట్ షిప్ చదువుతున్న మొదటి సంవత్సరం విద్యార్థిని పి.శ్రీహర్షిని ఇంప్రూవ్మెంట్ పరీక్షలో 500మార్కులకు గాను 493 మార్కులు సాధించి కళాశాలలో మొదటి స్థానంలో నిలి చిందని ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్ రెండో సంవత్స రంలో కూడా ఉత్తమ మార్కులు సాధించాలని విద్యార్థిని నీ అభినందించారు. రెండవ సంవ త్సరం లో కూడా ఇదే స్థాయిలో మార్కులు సాధిస్తే రాష్ట్రస్థాయిలో ర్యాంకు వస్తుందని ఆశించారు.

## వ్యవసాయ కూలీలందరికి ఆత్మీయ భరోసా ఇవ్వాలి



**అక్షర విజేత, మోర్తాడ్ :**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వ్యవసాయ కూలీలందరికి ఆత్మీయ భరోసా ఇవ్వాలని, ఇందిరా ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12వేలు వ్యవసాయ కూలీలందరికి వెంటనే అమలు చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా అధ్యక్షులు జి.కిషన్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో తాసిల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇందిరా ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12వేలు వ్యవసాయ కూలీలందరికి ఇచ్చి అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల హామీగా12 వేల రూపాయలను, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రతి వ్యవసాయ కూలికి 12 వేలు ఇస్తానని హామీ ఇచ్చారని, ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాక, ఇప్పటివరకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు అతిలేదు గతి లేదని ఆవేదన వ్యక్తం చెశారు. వ్యవసాయ కూలీలను పూర్తిగా విస్మరించారన్నారని తన ఎన్నికల హామీని తుంగలతొక్కారని,గంపెడు ఆశతో ఓట్లు వేసి గెలిపించిన వ్యవసాయ కూలీలకు హామీని అమలు చేయకుండా మొండి చేయి చూపారన్నారు. నామ మంత్రంగా అర, కొర కూలీలకు జీవన భృతి ఇస్తున్నట్టు ప్రకటించి అవికూడా పేర్లు ప్రకటించి డబ్బులు ఇవ్వకుండా చేతులు దులుపుకున్నారని, హామీని అమలు చేయాలని ఇప్పటికైనా వ్యవసాయ కూలీల దుస్థితిని మానవత దృక్పథంతో అర్థం చేసుకొని ఇస్తానన్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలను ప్రతి కార్మికుడికి వెంటనే ఇవ్వాలని లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయాలని ముట్టడిస్తాంఅని హేచ్చరించారు. ఈకార్యక్రమంలో దయాల్ సింగ్, ధోన్ పాల్ మాజీ సర్పంచ్ గంగ పోసాని,పద్మ , భూమగంగు, డాక్టర్ శీను, పోశెట్టి, నాని, దశరథ్, సలీమా, లక్ష్మి, అంజలి మోర్తాడ్ మండల వివిధ గ్రామాలకు చెందిన వ్యవసాయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఖనిజ సంపదను దోచుకునేందుకే ఆపరేషన్

**ఆపరేషన్ కగార్ ను ఆపి శాంతి చర్చలు జరపాలి.**
**సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్**



కేంద్ర ప్రభుత్వం దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ పేరుతో జరుపుతున్న మారణ హెూమాన్ని ఆపి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. అడవుల్లో కాల్పులను విరమించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ లో నిర్వహించనున్న మహా ధర్నా గోడపత్రికలను విడుదల చేశారు. మాట్లాడుతూ.. అడవుల్లోని ఖనిజ సంపదను, వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టి అందుకు అడవుల్లో ఉన్న మావోయిస్టులను ఆదివాసీలు గిరిజనులను తరిమి వేసేందుకే కేంద్రం ఆపరేషన్ కగారును చేపట్టిందన్నారు. దీనికి వ్యతిరేకంగా మంగళవారం ఇందిరా పార్క్ లో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా జరుగుతోందని అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పృథ్వి నాదం, నేతలు శిరీష, పాల్గొన్నారు.

## మేదినీపూర్ గ్రామంలో రచ్చబండ కార్యక్రమం



**అక్షర విజేత గజ్వేల్:**

వికసిత్ భారత్ 11 సంవత్సరాల పాలన పూర్తి చేసిన సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు,జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు కుకూనూరుపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డాకూరి కుమార్ స్వామి ఆధ్వర్యంలో మేదినీపూర్ గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర గీతా సెల్ కో కన్వీనర్ రాగుల కిరణ్ కుమార్ గౌడ్ హాజరు కావడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో దేశ ప్రజల సంక్షేమం కోసం చేసిన కార్యక్రమాలు గ్రామస్తులకు వివరించడం జరిగింది.అనంతరం అనుముల సంపత్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ దూర దృష్టితో మూడు నెలల బియ్యం ఏకకాలంలో ఇవ్వడం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది అని అన్నారు.సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో మోడీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి గ్రామంలో అందే విధంగా కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జనరల్ సెక్రెటరీ కృష్ణమూర్తి మరియు మండల జనరల్ సెక్రెటరీ దాసరి స్వామి,పాప గౌని సదానంద గౌడ్,ఉపాధ్యక్షులు బోనాల రాజు,బూత్ అధ్యక్షులు నంగి కనుకయ్య,మేధునిపూర్ మాజీ సర్పంచ్ బోయిన రాములు,కార్యకర్తలు బూరుగు యాదగిరి,శేఖర్,బూరుగు నారాయణ,బోయిన నర్సింలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ



**అక్షర విజేత, మోర్తాడ్ :**

మోర్తాడ్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ఎస్సీ బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన విద్య అందిస్తున్నామని ఉచిత పార్టీ పుస్తకాలను ప్రభుత్వం అందిస్తుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మగ్గిడి ప్రవీణ్, ఐకెపిసిసి మహేందర్, ఉపాధ్యాయులు విట్టల్,మానస తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు రెవెన్యూ శాఖ అధికారులను సంప్రదించి భూ సమస్యలు పరిష్కరించుకోవాలి



**అక్షర విజేత గజ్వేల్:**

మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో సోమవారం రోజున మండల తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి గ్రామ ప్రజల సమక్షంలో భూభారతి రెవెన్యూ చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతుల యొక్క భూ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరుగుతుందని గ్రామ ప్రజలకు తెలియజేశారు. మండలంలోని ప్రజలు తమ భూ సమస్యలు ఏమైనా ఉంటే తమ గ్రామాలలో నిర్వహించబోయే రెవెన్యూ అవగాహన సదస్సులో పాల్గొని రెవెన్యూ శాఖ అధికారులను సంప్రదించి భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. పట్టా పాస్ పుస్తకాలలో ఏవైనా లోపాలు ఉంటే వారు వెంటనే దరఖాస్తులు ఇవ్వాలని, ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా రైతుల సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామస్తులకు భూభారతి చట్టం లోనీ పలు రకాల సూచనలు సూచించి, కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకం యాదగిరి,ఆర్ఐ , కొంతం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయుష్ కరాటే అకాడమీ అఫ్ ఇండియా బెల్ట్ అవార్డింగ్ అందజేత



**అక్షరవిజేత, దేవరకొండ**

దేవరకొండ, అయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా నిర్వహించిన బెల్ట్ అవార్డింగ్ కార్యక్రమం నిన్న అత్యంత ఉత్సాహంగా మరియు శాస్త్రీయంగా జరిగింది. దేవరకొండలోని పీపీఆర్ ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన సీనియర్ కరాటే మాస్టర్లు, తల్లిదండ్రులు మరియు అభిమానులు హాజరయ్యారు.కార్యక్రమం ప్రారంభంలో మా అకాడమీకి చెందిన పాత విద్యార్థులు కొత్త విద్యార్థులు అందరూ కరాటే యూనిఫామ్ ధరించి నిర్వహించిన బ్యాండ్ ర్యాలీతో బహుకంకణంగా ప్రారంభమైంది. శ్రమ, నియమం మరియు కరాటేలో ఉన్న పురోగతికి గుర్తుగా విద్యార్థులకు వారి బెల్ట్‌లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన దేవరకొండ మాజీ జెడ్పీటీసీ సురేష్ గౌడ్ దేవరకొండ యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ శ్రీ సుజిత్ కుమార్ వీరితో పాటు సీనియర్ మాస్టర్లు కూడా హాజరయ్యారు:

**సెన్సీ విజయ్ కుమార్ గౌడ్**

**మాస్టర్ విక్కీ రంగు గణేష్ గౌడ్ మాస్టర్ సాయి కుమార్**

మాస్టర్ గణేష్ నాయక్ మాస్టర్ కేశవ్ గౌడ్ మాస్టర్ మధు మాస్టర్ శివకృష్ణ గౌడ్ మాస్టర్ రవి మాస్టర్ చింటూ ఈ ప్రతిష్టాత్మక విద్యార్థులను ప్రోత్సహిస్తూ, క్రీడలు, ఆత్మ నియంత్రణ, వ్యక్తిత్వ వికాసంలో కరాటే ఎంతగానోఉపయోగపడుతుందంటూ ప్రసంగించారు అయుష్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు చీఫ్ ఇన్స్ట్రక్టర్ సెన్సై టీ. చైతన్య తల్లిదండ్రుల సహకారానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కరాటే ద్వారా శారీరక బలంతో పాటు, ఆత్మవిశ్వాసం, గౌరవం ఏకాగ్రత వంటి విలువలు పిల్లల్లో పెరుగుతాయని వివరించారు కార్యక్రమం అనంతరం స్నేహ భోజనం మరియు స్మృతిచిత్రాల సెషన్లతో ఉత్సాహంగా ముగిసింది. ఇది అందరికీ ఒక స్మరణీయమైన రోజు అయ్యింది.

అయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఇక్కడే మార్షల్ ఆర్ట్స్ లో నైపుణ్యం ప్రారంభమవుతుంది



# వ్యవసాయాన్ని పండుగ చేసిన ఇందిరమ్మ ప్రభుత్వం

### రైతుభరోసా నిధులను విడుదల చేసిన సీఎం
### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





**అక్షరవిజేత,పాపన్నపేట**

ఇందిరమ్మ ప్రభుత్వంలో వ్యవసాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పండుగ చేశారని, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. పాపన్నపేట మండలం పొడిచన్ పల్లి రైతు వేదికలో సోమవారం ఏర్పాటు చేసిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ లను అనుసంధానం ప్రారంభోత్సవ ప్రత్యక్ష కార్యక్రమాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కల్సి ఎమ్మెల్యే రోహిత్ రావు, జిల్లా వ్యవసాయ అధికారులు తదితరులు, రైతులు వీక్షించారు.అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతులను రాజులుగా చేయాలన్న ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్నివిధాలా అదుకుంకుటుందని తెలిపారు.రైతులకు భరోసా కల్పించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.రైతుభరోసా, రైతు భీమా, రుణమాఫీ కార్యక్రమాలను పటిష్టంగా అమలుచేసే ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వమని రోహిత్ రావు వివరించారు.


# భూ భారతి చట్టం"తో దళితులకు న్యాయం జరగాలి

**ఏండ్ల తరబడి ఆక్రమణలో దళితుల భూదాన్ భూములు**
**క్రయవిక్రయాలు జరపకూడని భూదాన భూములు,**
**భూ స్వాములు క్రయం పేరుతో**
**రికార్డులలో నమోదు చేయించుకోవడం గమనార్హం**
**భూ భారతి చట్టాన్ని అధికారులు పటిష్టంగా అమలు చేయాలి**



**అక్షర విజేత ఖమ్మం:**

భూదాన యజ్ఞ బోర్డు ద్వారా భూమిలేని నిరుపేదలకు భూమి చెందే విధంగా, ఆచార్య వినోబాభావే ద్వారా దళితులకు పంచిన భూమి ఏండ్లుగా ఆక్రమణకు గురై ఉందని, దరఖాస్తులు పరిశీలించి భూ భారతి చట్టంతో అర్హత కలిగిన దళితులకు న్యాయం చేయాలని కొరకొప్పుల రాంబాబు, సీతారాములు, శ్రీను అధికారులను వేడుకున్నారు. సోమవారం ఖమ్మం జిల్లా, ఏనుకూరు మండల పరిధిలోని మేడిపల్లి రెవెన్యూ గ్రామంలో భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. భూ సమస్యల సత్వర పరిష్కారంకొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టాన్ని అధికారులు పటిష్టంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారన్నారు. 1950లో ఆచార్య వినోబాభావే భూమిలేని నిరుపేదలకు భూదాన యజ్ఞ బోర్డు ద్వారా భూములను పంచి ఇచ్చారు. అందులో భాగంగా ఏన్కూర్ లోని దళితులకు మేడేపల్లి సర్వే నెంబర్ 76 లో గల 9.20 ఎకరాల మెట్ట భూమిని పంచి ఇచ్చారు. అట్టి భూమి ఎన్నో ఏండ్లుగా ఆక్రమణకు గురై ఎన్నిసార్లు అధికారులకు దరఖాస్తులు చేసిన ఫలితం దక్కలేదన్నారు. అట్టి భూమిని భూస్వాములు క్రయం పొందినట్టు నాటి కొందరి అధికారుల చొరవతో రికార్డులలో అక్రమ పద్ధతిలో ఎక్కించుకొని అనుభవిస్తున్నారని ఆరోపించారు. భూ భారతి చట్టంతో నైనా దళితుల భూ సమస్య పరిష్కారం కావాలని వారు కోరారు.



## రైతు నేస్తం కార్యక్రమం



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండల కేంద్రం,మనాల మరియు తాటిపెల్లి గ్రామాలలోని రైతువేదిక నందు రైతు నేస్తం కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే రాష్ట్ర%శీ% అంతటా 1031 రైతువేదికలకు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ లను అనుసంధానం మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా రైతులు వీక్షించారు.మల్యాల రైతు వేదికలో మండల స్పెషల్ ఆఫీసర్ మనోజ్,ఎంపీవో ప్రవీణ్,ఏఈఓ కారుణ్య కుమార్,తాటిపల్లి రైతువేదిక నందు ఎంపిడిఓ స్వాతి,ఏఈఓ లు,కె.శ్రీనివాస్ మరియు ఈ.శ్రీనివాస్ లు,మనాల రైతు వేదికనందు ఏవో కె.చంద్ర దీపక్,ఏఈఓ మంజుల మరియు రైతులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లా పాలనాధికారిగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిని సోమవారం జిల్లా న్యాయమూర్తి జీ.వీ.ఎన్.భరతలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా న్యాయస్థానాల సముదాయ భవనంలోని జిల్లా జడ్జి ఛాంబర్లో ఆమెకు పూల మొక్కను అందించారు. జిల్లా స్థితిగతులపై, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ఇరువురు కొద్దిసేపు చర్చించారు.



## ఉమాకేదారీశ్వర ఆలయంలో పూజలు నిర్వహించిన రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి



**అక్షరవిజేత,పాపన్నపేట**

ప్రతి ఒక్కరు భక్తిని అలవర్చుకొని ప్రతి నిత్యం భగవంతున్ని పూజించాలని రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. సోమవారం పాపన్నపేట మండల పరిధిలోని నాగసాన్ పల్లి లో గల శ్రీ ఉమాకేదారేశ్వర దేవాలయంలో ప్రతినెల జరిగే పూజా కార్యక్రమంలో భాగంగా శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారు మాట్లాడుతూ భగవంతుడు సేవే మాధవసేవ అన్నారు. ప్రతినిత్యం ప్రతి ఇంట్లో నిత్యం పూజలు చేయడం మనశ్శాంతి ఉంటుందని, ఆ భగవంతుడి కృప అందరిపై ఉంటుందని అన్నారు. బెజుగం రవీందర్ దంపతులు స్వామివారికి పాదపూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజశేఖర్ శర్మ, శ్యామ్ సుందర్ శర్మ, రామ్ శర్మ, పార్శీ నర్సింలు గుప్తా,ఇంద్రసేనారెడ్డి, ఎర్రం రవీందర్ గుప్తా,యాబన్న, మహేందర్,సాయిబాబా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 123 ఫిర్యాదులు

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్





**అక్షర విజేత, నిజామాబాద్ :**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 123 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్ లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**పోస్టర్లు ఆవిష్కరణ**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 21న ఉదయం 6.55 గంటల నుండి 8.30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్డులో గల శ్రీరామ గార్డెన్స్ లో సామూహిక యోగ సాధన ప్రదర్శన ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని యువజన సంఘాలు, మహిళా మండళ్లు, విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వ్యాపారస్థులు, క్రీడాకారులు, అన్ని వర్గాల వారు సామూహిక యోగ సాధనలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా ఆయుష్ విభాగం నోడల్ అధికారి డాక్టర్ జె. గంగాదాసు, వైద్యులు తిరుపతి, వెంకటేష్, డీపీఎం వందన, ఫార్మసిస్ట్ ఎన్.పురుషోత్తం, భిక్షపతి, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మోపాల్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ శంకుస్థాపన


## పాల్గొన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి





**అక్షర విజేత , నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం మోపాల్ మండల కేంద్రంలో సోమవారం రోజున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకుల పల్లి భూపతి రెడ్డి ,డి జి ఎం సాహు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ మోపాల్ మండలానికి నాకు ఎంతో అనుబంధం ఉందని, గతంలో తెలంగాణ ఉద్యమంలో మోపాల్ గ్రామంలో ఉద్యమం చేశానని అన్నారు. ఎన్నికల సమయంలో మోపాల్ మండలానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియను ఏర్పాటు చేయాలని ఆరోజే చెప్పానని అన్నారు. మోపాల్ మండలం ఏర్పాటు చేయడానికి నా కృషి ఎంత ఉందని మోపాల్ గ్రామస్తులకు తెలుసు అని అన్నారు. ఇక్కడ ధర్నాలు ఎన్నో కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. నాకు ఈ ప్రాంతం అంటే నాకు ఎంతో అభిమానం అని అన్నారు. ఎస్బిఐ బ్యాంకు అంటే ఆర్.బి.ఐ బ్యాంకు గుండెకాయ లాంటిదని అన్నారు. 30 కోట్లతో ఈ బిల్డింగ్ నిర్మించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ట్రైనింగ్ సెంటర్ కావాలని అడుగుతున్నారు భవిష్యత్తులో చేసుకుందామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి హామీ ఇచ్చారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఎస్బిఐ బ్యాంకు అడ్మినిస్ట్రేటివ్ భవనాన్ని నిర్మించుకోవడం జరుగుతుంది అన్నారు. 120 సంవత్సరాలు అనుభవం గల ఈ బ్యాంకు మన ప్రాంతంలో బ్రాంచ్ ని స్థాపించడం వల్ల , మోపాల్ ప్రజలకు ఉపాధి కల్పిస్తూ కల్పిస్తుందని, ఇక్కడి ప్రాంత వాసులకు నాలుగ స్థాయి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎస్బిఐ బ్యాంకు అధికారులకు ఎమ్మెల్యే కోరారు. మంచిప్ప ఎస్బిఐ బ్రాంచ్ ను అక్కడి నుంచి తరలిస్తామని అనగా ఆ బ్యాంకు భవనం కోసం ఎమ్మెల్యే కోటా నుండి నిధులు మంజూరు చేసినాను అన్నారు. ఇప్పుడు ప్రస్తుతం మంచిప్ప ఎస్బిఐ బ్యాంకు వ్యవసాయదారులకు, ప్రజలకు రుణాల రూపంలో సహాయం చేస్తున్నది ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. కార్పొరేట్ సంస్థల కొన్ని సి ఎస్ ఆర్ ఫండ్ ను కేటాయించి, గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల కోసం కేటాయించి ఆ గ్రామ అభివృద్ధికి పాటుపడతారని అన్నారు. ఎస్బిఐ అడ్మినిస్ట్రేటివ్ భవనంతో పాటు, మండల రెవిన్యూ ఆఫీసు, పోలీస్ స్టేషన్, మండల ఎంపీడీవో ఆఫీస్, మండల ఎడ్యుకేషన్ ఆఫీస్ వంటి భవనాలు అన్ని ఒకే సముదాయంలో ఉండాలని ఇక్కడనే సిగ్నేచర్ ఇలాంటి భవనాన్ని నిర్మిస్తున్నావని అన్నారు. అలాగే మంచిప్ప ప్రాజెక్ట్ కు సంబంధించి పాత డిజైన్ కు రాష్ట్ర ప్రభుత్వం అనుమర్తించిందని, వారం రోజులలో ప్రకటిస్తుందని అన్నారు. అంతకు ముందు ఎస్బిఐ డీజీఎం సాహు మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అడ్మినిస్ట్రేటివ్ భవనానికి స్థలం కావాలని అడగగానే నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అనుకూలంగా స్పందించి, నిజాంబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎస్బిఐ వారు అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, బ్యాంకు బ్రాంచ్ ని స్థాపించడం నాకు ఎంతో సంతోషమని ప్రభుత్వం నుంచి పెను వెంటనే అనుమతులు తీసుకువచ్చారని అన్నారు. మోపాల్ మండల ప్రజలకు, నాయకులకు, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్, బ్యాంకు మేనేజర్, ఆర్డీవో రాజేంద్ర కుమార్, మండల తహసిల్దార్ రామేశ్వర్, కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, పిఏసిసి చైర్మన్లు, గోపాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప్, సతీష్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు మోపాల్ మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసము, అంగన్వాడి మేళ కార్యక్రమం.! నర్సాపూర్ సిడిపిఓ హేమ భార్గవి.!!



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలో సోమవారం ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాల్లో భాగంగా సామూహిక అక్షరాభ్యాసము,వెల్కండేలను ఘనంగా నిర్వహించడం జరిగింది. సామూహిక అక్షరాభ్యాసంలో భాగంగా పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. వెల్కమ్ డే లో భాగంగా పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల కృత్యాలతో పాఠశాల వైపు ఆకర్షితులను చేయడం కోసం సిడిపిఓ ఆదేశాల మేరకు అంగన్వాడి మేళ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోష, మనోరాబాద్ సూపర్వైజర్ మెహతా, మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు ఆయాలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆకుల విహాన్ జన్మదినం సందర్భంగా బగలాముఖి శక్తి పీఠం దేవాలయంలో ప్రత్యేక పూజలు!!





**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా నిలసిన శ్రీబగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో మాసాయిపేటలోని సఫ్రాన్ వాల్యూ వెంచర్ డైరెక్టర్, ఉత్తమ ద ట్రైప్స్ ఆఫ్ ఇండియా, టైమ్స్ బిజినెస్ అవార్డు గ్రహీత ఆకుల రామకృష్ణ , రాణిలపుణ్య దంపతుల కుమారుడు ఆకుల విహాన్ పుట్టినరోజు సందర్భంగా బగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో ఎస్ఎల్ఎన్ మ్యాంగో వెంచర్ సూపర్వైజర్ నాగేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ బగలాముఖి అమ్మవారి దయవల్ల ఆకుల విహాన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగలాముఖి అమ్మవారిని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బగలాముఖిశక్తి పీఠం నాకు వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిజికల్ డైరెక్టర్ అతిథి అధ్యాపక పోస్ట్ కు దరఖాస్తు




**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండలం తాటిపెల్లి గ్రామంలోని తెలంగాణ ప్రభుత్వ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాల (బాలికలు) లో 2025-26 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న ఫిజికల్ డైరెక్టర్ అతిథి అధ్యాపక సిబ్బంది పోస్టుల కాళీ ఉందని భర్తీకి సంబంధించి ఆసక్తి మరియు అనుభవం గల అభ్యర్థులు తమ బయో-డేటాను పాఠశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ మానస (9866559701) తెలిపారు.

## మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి కి ఘన నివాళులు అర్పించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి- మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డి



**అక్షరవిజేత,పాపన్నపేట**

మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి చిత్రపటానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మెదక్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల శశిధర్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళులర్పించారు.

# ప్రజావాణికి 68 ఫిర్యాదులు



**వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.**
**అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ**
**పరిష్కరించాలని అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (68) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ%-% 30, ఇతర శాఖలకు %-% 38, మొత్తం 68 దరఖస్తులు అందాయి.

అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతువేదికల ద్వారా ఆధునిక సాగు విధానాలు




అక్షర విజేత, మోర్తాడ్ :

మోర్తాడ్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతు వేదికల ద్వారా రైతులకు ఆధునిక సాగు వ్యవసాయ విధానాలపై సలహాలు సూచనలు అందజేస్తామని వ్యవసాయ అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లాంచనంగా ప్రారంభించారు. మోర్తాడ్ మండలంలోని దొనకల్ పాలెం మోర్తాడ్ రైతు వేదికలలో నూతనంగా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. గతంలోని ఈ సదుపాయాన్ని కలిగి ఉన్న మోర్తాడు రైతు వేదికలో కూడా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా రైతుల పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా నూతనంగా రైతు నేస్తం కార్యక్రమం క్రింద వీడియో కాన్ఫరెన్స్ యూనిట్స్ ని మంజూరు చేయడం జరిగింది. రైతులకు నేరుగా వ్యవసాయానికి సంబందించిన సలహాలు సూచనలు ఇవ్వడానికి, ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు వీక్షించి వారి యొక్క సందేహాలు నివృత్తి చేసుకోవడానికి రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మండల వ్యవసాయ ఆదికారి హరీష్ కుమార్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత, లకపతి, రైతులు రాములు, మురళి, మహిపాల్, బుమన్నా, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

# నా భూమిని అక్రమంగా సాగు చేసుకుంటున్న వారి పై చర్యలు తీసుకోవాలి

## మోపాల్ పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

తన భూమిని అక్రమంగా సాగు చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తాటోజు చంద్రకళ అనే మహిళ సోమవారం మోపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాటోజు చంద్రకళకు సిర్పూర్ గ్రామ శివారులో సర్వే నంబర్ 602/46లో 3 ఎకరాల భూమి ఉందన్నారు. గత ప్రభుత్వం 2000 సంవత్సరంలో తనకు సిర్పూర్ గ్రామంలో ప్రభుత్వం ఈ భూమిని ఇవ్వడం జరిగిందన్నారు. ఆ భూమిలో తన శక్తి మేరకు 1 ఎకరం భూమిని సాగు చేసుకున్నానని, మిగిలిన భూమిని సాగు చేసుకునే సమయంలో తన భూమి పైభాగంలో మొరం క్వారీ నడవడం వల్ల సాగు చేయలేకపోయినట్లు తెలిపారు. తర్వాత కొద్ది రోజులకు తన మిగిలిన భూమిలో మిషన్ భగీరథ పైపులు డంపింగ్ చేసినట్లు తెలిపారు. తనకు ఆరోగ్యం బాగాలేక, తన భూమి వద్దకు వెళ్లకపోవడంతో ప్రస్తుతం తన భూమిలో సిర్పూర్ మాజీ సర్పంచ్ సామ ముత్యంరెడ్డి తన భూమిని అక్రమించికున్నాడని వాపోయారు. తనకు తెలియకుండానే భూమిని సాగు చేస్తున్నారని ఇదేమిటని ముత్యంరెడ్డిని ప్రశ్నిస్తే నీకు ఇక్కడ ఎటువంటి భూమి లేదని, నీకు దిక్కున్న చోట చెప్పుకోవాలంటూ తనను భయభ్రాంతులకు గురి చేశాడని చంద్రకళ వాపాయారు. కావున పోలీసు, రెవెన్యూ అధికారులు నా భూమిని అక్రమంగా అక్రమించుకుని సాగు చేయడమే కాకుండా, తమకు బెదిరిస్తున్న సామ ముత్యంరెడ్డిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

# నూతన మంత్రి వాకిటి శ్రీహరికి శుభాకాంక్షల వెల్లువ.

ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

నూతన మంత్రి వాకిటి శ్రీహరికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో, తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్యకార శాఖలు, క్రీడలు, యువజన సేవల శాఖల మంత్రిగా వాకిటి శ్రీహరి నియమితులైన సందర్భంగా సోమవారం సచివాలయంలోని అతని ఛాంబర్లో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి తో కలిసి తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# నగర శివారులోని ఎమ్మెస్సార్ బార్ సీజ్




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ నగర శివారులోని అర్సపల్లి లో నిర్వహిస్తున్న ఎమ్మెస్సార్ బార్ ను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు సోమవారం తనిఖీలు చేసి సీజ్ చేశారు. ఎమ్మెస్సార్ బార్లో నిర్వాహకులు రిజిస్టర్లు సక్రమంగా మెయింటైన్ చేయడం లేదని, నౌకర్ నామ రిజిస్టర్లు నిర్వహించడం లేదని వచ్చిన ఫిర్యాదుల మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ స్వప్న ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ దిలీప్ ఎంఎస్ఆర్ బార్ సీజ్ చేసినట్లు వారు తెలిపారు.



# పోడు సాగు భూములకు ప్రభుత్వం వెంటనే పట్టాలి ఇవ్వాలి






అక్షర విజేత, మోర్తాడ్ :

ఆరు దశాబ్దాల కాలంగా పోడు భూములను సాగు చేసుకుంటున్న దళిత మైనార్టీ వెంటనే పట్టాలు ఇవ్వాలని అఖిలభారత ఐక్య రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ సారా సురేష్ దేవరాం డిమాండ్ చేశారు. సోమవారం కమ్మర్ పల్లి మండల కేంద్రంలో అఖిలభారత ఐక్య రైతు సంఘ ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్మర్పల్లి మండల పరిధిలో హస కొత్తూరు, బషీరాబాద్, చౌట్ పల్లి, కమ్మర్పల్లి, అమీర్ నగర్, నర్సాపూర్ గ్రామాలకు చెందిన దళిత, గిరిజన, వెనుకబడిన, ప్రజలు సుమారుగా 60 సంవత్సరాలకు పైగా సాగు చేసుకుంటున్న భూములకు గత ప్రభుత్వం పట్టాలిస్తానని చెప్పి మోసం చేసినందుకు సరైన గుణపాఠం చెపారని అన్నారు. అంతేకాక పట్టాలిచ్చి రైతుబంధును కూడా ఇస్తానని చెప్పిన కేసీఆర్ మోసం చేశాడని స్వయంగా నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో చెప్పి తాను అధికారాంలోకి రాగానే అందరికీ పట్టాలి ఇస్తానని రైతు భరోసా కల్పిస్తానని 6 గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చి మరిచిపోతునారని ఎద్దేవా చేశారు. ఇప్పటికన్నా అనేక సార్లు ప్రభుత్వాలకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ అతి లేదు గతి లేదని గుర్తు చేశారు. ఫారెస్ట్ అధికారులు అవినీతికి పాల్పడుతూ ఆర్థికంగా బలంగా ఉన్నవారికి అండగా నిలబడడమే కాకుండా పేద వర్గాలపై కేసులు పెడతామని సతాయిస్తున్నారని ఫారెస్ట్ అధికారుల తీరు మార్చుకోకపోతే అవినీతి అధికారులు రంగంలో ప్రవేశించాల్సి వస్తుందని గుర్తు చేశారు. ఇప్పటికైనా సర్వేలు జరిపి అర్హులని గుర్తించాలని మర్చిపోతున్న అధికారులు అధికార పార్టీ నాయకులు వచ్చే ఎన్నికల్లోతిరిగి మా గ్రామాలకు వస్తే నిలదీయాలని పిలుపు ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా కొద్దిరోజుల్లోనే కలెక్టర్ కలిసి వీరికి పట్టాలు ఇవ్వాలని ఫారెస్ట్ అధికారుల వేధింపులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు సిరికొండలాంటి గ్రామాల్లో హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ భూముల్లోకి రానివ్వకుండా అడ్డుకుంటున్న ఫారెస్ట్ అధికారుల వైనాన్ని దుయ్యబట్టారు.. పట్టాలు ఉన్న వారిని సైతం హక్కు పత్రాలు ఇచ్చిన వారిని సైతం సాగు చేసుకోకుండా అడ్డుకుంటున్నారని డబ్బులు ఇస్తే ఊరుకుంటున్నారని పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగితే ఎవరు చూడరని అనుకోవడం ఫారెస్ట్ అధికారులు ఇప్పటికైనా మేలుకోండి మీ తప్పుడు పద్ధతుల్ని మానుకోవాలిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి. బి అశోక్. అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల అధ్యక్షులు వి బాలయ్య. నాయకులు అశోక్. టీ బాలకిషన్. ఢిల్లీ గంగాధర్. శంకర్ . ముత్తన్న. కే. రాజేశ్వర్. రవితేజ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండలం ఇంచార్జీ బక్కని రవి మాదిగ





అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండల తుమ్మలూరు గ్రామం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ,పిలుపుమేరక

తుమ్మలూరు గ్రామ ఇంచార్జీ స్వర్ణగంటి ఆకాశ్ ఆధ్వర్యంలో కమిటీ నీ సంస్థగతంగా బలోపేతంగా తుమ్మలూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఎం ఎస్ పి నూతన కమిటీని మహేశ్వరం మండల ఇంచార్జీ బక్కని రవి మాదిగ,మహేశ్వరం మండలం అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ , తుమ్మలూర్ గ్రామ శాఖ ఇంచార్జీ స్వర్ణగంటి ఆకాశ్, సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది

అనంతరం మాట్లాడుతూ

సమాజంలో ఉన్నటువంటి అట్టడుగు వర్గాల ప్రజల సమస్యలను అజెండాగా తీసుకొని అన్న ముందుకు పోయే ప్రయాణంలో సంస్థాగతంగా గ్రామస్థాయిలో జాతిని బలోపేతం చేయడానికి ఈ నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు అలాగే ఎమ్మార్పీఎస్ గద్దెలు లేని చోట ఏర్పాటు చేసుకొని జులై 7న జరిగే 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెద్ద ఎత్తున మన జాతి తో పాటు అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేసి ఘనంగా గ్రామ, గ్రామాన పిలుపునిస్తూ, నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ చేయించడం జరిగినది అలాగే కృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు రావడం యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవంగా భావించాలన్నారు, 30సం ఎమ్మార్పీఎస్ ఉద్యమం సాధించిన విజయాలను జాతి బిడ్డలకు విద్యార్థులకు మండల తెలియజేశారు.తుమ్మలూర్ ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ సభ్యులు

అధ్యక్షులు గట్టగల్ల చంద్రయ్యా మాదిగ, ఉపాధ్యక్షులు గట్టగల్ల యాదయ్య కోశాధికారి బయ్యగల్ల అనిల్,ప్రధాన కార్యదర్శి గట్టగల్ల తరుణ్,అధికార ప్రతినిధి ముక్కిరి వెంకటేష్ ఎన్నిక చేయడం జరిగినది సలహాదారులుగా, ఏనుగుల రాములు ఈ కార్యక్రమంలో

మండలం అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, తుమ్మలూర్ ఇంచార్జీ ఆకాశ్ మాదిగ, గట్టగల్ల రాజశేఖర్ మాదిగ, గోవర్ధన్ మాదిగ, తరుణ్, అఖిల్, నరసింహా, కృష్ణయ్య, శ్రీకాంత్ తదితర ఎమ్మార్పీఎస్ గ్రామ పెద్దలు జాతి బిడ్డలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం

బీజేపీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి లో సోమవారం బీజేపీ ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పరిపాలన గురించి ప్రజలకు వివరించే రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా హాజరైన బీజేపీ ఓబీసీ మోర్చ గీతా సెల్ రాష్ట్ర కో కన్వీనర్, సిద్దిపేట జిల్లా ఓబీసీ ఇంచార్జ్ రాగుల కిరణ్ కుమార్ గౌడ్,సిద్దిపేట జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి గర్నేపల్లి కృష్ణమూర్తి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం బీజేపీ ప్రభుత్వ పాలనలో పురోగమిస్తుందని,బీజేపీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించే రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జయ కేతనం ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ ద్వారానే ప్రజా సంక్షేమ పాలన సాధ్యమని భారత దేశం బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రపంచ దేశాల సరసన నిలిచే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తిరుపతి,ఈశ్వర్ చంద్రం,బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# రైతునేస్తం కార్యక్రమం జయప్రదం చేయండి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

సీఎం వీడియో కాన్ఫరెన్స్
మార్కెట్ కమిటీలు, రైతులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలి.

అక్షర విజేత మహేశ్వరం



రైతునేస్తం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి,నిర్వహించే ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, సూచించారు.మహేశ్వరం మార్కెట్ కమిటీ సభ్యులు ఈ వీడియో కాన్ఫరెన్స్ ను విజయవంతం అయ్యేలా చూడాలని కిచ్చెన్న కోరారు.రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మహేశ్వరం నియోజకవర్గం రైతులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నేరుగా మాట్లాడుతారని చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు, నేదునూర్, బేగంపేటల్లోని జరిగే రైతునేస్తం ముఖాముఖిలో అన్నదాతలు పాల్గొనాలని లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.రైతు రుణమాఫీ, భరోసా, బోనస్ టెక్నికల్ గా రాని వారు పొలం పాస్ పుస్తకాలు, ఆధార్, బ్యాంక్ పాస్ బుక్ లను రైతు వేదిక దగ్గర వ్యవసాయ అధికారులకు అందజేయాలని కె ఎల్ ఆర్ , సూచించారు.కర్షకలోకానికి రూ.78 వేల కోట్లు రేవంత్ సర్కార్ ఖర్చు చేసిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న రైతు సంక్షేమాన్ని, సీఎం రేవంత్ రెడ్డి, సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు.

# హరీష్ రావుకు అస్వస్థత !

అక్షర విజేత, హైదరాబాద్ :



బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. ఆయనకు తీవ్ర జ్వరంతో పాటు క్షీణించిన ఆరోగ్యం కారణంగా బేగంపేట కిమ్స్ హాస్పిటల్‌కి తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆయనకు చికిత్స కొనసాగుతోంది.ఈ ఘటన, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతున్న సమయంలో చోటుచేసుకుంది. సమావేశం మధ్యలో హరీష్ రావు అస్వస్థతకు గురవ్వడంతో వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించి చికిత్స ప్రారంభించారు.వైద్యుల ప్రకారం, హరీష్ రావుకు ప్రస్తుతం హై ఫీవర్ ఉన్నా ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు. పూర్తి మెడికల్ టెస్టులు జరిపిన తర్వాత పూర్తి స్థాయి ఆరోగ్య నివేదిక అందించనున్నారు.

# 42 వెటర్నరీ మెడికల్ షాపులకు నోటీసులు జారీ !

అక్షర విజేత, హైదరాబాద్ :

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వెటర్నరీ మెడికల్ షాపులు, పెట్ క్లినిక్స్, వెటర్నరీ దవాఖానాలపై సోమవారం జరిగిన తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలపై తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ( చర్యలు చేపట్టింది. మొత్తం 42 వెటర్నరీ సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

ఈ తనిఖీల్లో పలు శాకాహార, మాంసాహార ఉత్పత్తుల్లో ఉపయోగించే జంతువులపై అనధికారికంగా యాంటిబయోటిక్స్ వినియోగిస్తున్నట్లు గుర్తించారు. వెల్లడించినట్లుగా డైరెక్టర్ జనరల్ షహ్నవాజ్ ఖాసిం తెలిపారు.



# మానవత్వం చాటిన కిచ్చెన్న

బాధితుడిని పరామర్శించిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి
సీఎంర్ఫ్ సహా ఆర్థిక సహాయం అందించేలా
చర్యలు తీసుకోవాలని పీఏలకు ఆదేశం



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ ధ్యేయంగా పనిచేస్తున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి.. యాక్సిడెంట్ బాధితుడు ని గమనించిన లక్ష్మారెడ్డి. అందరినీ పక్కకు జరిపి ప్రమాద బాధితుడిని పరామర్శించారు కేఎల్ఆర్. కంపెనీలో పనిచేసే ఎలక్ట్రిషన్ శ్రీనివాస్ రెడ్డి,గా వెంటనే గుర్తించారు కిచ్చెన్నగారు.మానవాత దృక్పథంతో వెంటనే సీఎంఆర్ఎఫ్ సహా ట్రస్ట్ నుంచి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని తన వ్యక్తిగత సిబ్బందిని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,ఆదేశించారు.ధన్యవాదాలు తమ ఇబ్బందిని గమనించి సహాయం చేయటం సహా కారు దిగొచ్చి పలకరించటంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# నూతన కలెక్టర్‌ను కలిసిన రాష్ట్ర సహకార్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ఇటీవల నిజామాబాద్ జిల్లాకు నూతనంగా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన టీ.వినయ్ కృష్ణ రెడ్డిని సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. వీరితో పాటు, రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్, సిరికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, కౌశిక్ పాల్గొన్నారు.

# సీపీని కలిసిన ఏడవ బెటాలియన్ కమాండెంట్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్యను 7వ బెటాలియన్ కమాండెంట్ సాయిచైతన్యను సోమవారం మర్యాదపూర్వకంగా కలిలసారు. నిజామాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సీపీ సాయి చైతన్యను 7వ బెటాలియన్ కమాండెంట్ పి. సత్యనారాయణ పువ్వుల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ బెటాలియన్ కమాండెంట్ ని స్వాగతిస్తూ అభినందించారు.




printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com